

**త**మ్ముడు రామారావు రీసెర్చి చేయడానికి యూనివర్సిటీలో చేరతాననేసరికి లోకేశ్వరరావు గుండె గుభేలుమంది. డబ్బు ఖర్చవుతుందని కాదు, 'ఇంతటి దుర్బుద్ధి వీడికి పుట్టిందేమా?'' అని. రామారావు పరాసరి వచ్చి ''మన పక్కింటి వెంగళప్పను కత్తితో రెండుగా నరికి, వాడి పెళ్లాన్ని లేవదీసుకు పోతున్నాను.'' అన్నా అంత ఆశ్చర్యపోయేవాడు కాదేమో? ఎన్నోవిధాల నచ్చచెప్పడానికి ప్రయత్నించాడు. కానీ, వాడు మాట వింటేనా?

''ఎమ్. ఎస్‌సి. మెరైన్‌బయాలజీ ఫస్టు క్లాసులో పాసయి ఊరికే ఉండమంటావా, అన్నయ్యా! మెరైన్ బయాలజీ మన దేశంలో ఇప్పుడిప్పుడే అందరి దృష్టి లోనూ పడుతున్న ఫీల్డు. ఇందులో రీసెర్చి చేస్తే ఎంత మంచిపేరు వస్తుందనుకున్నావు? అదీకాకుండా మన దేశంలో ఆహారధాన్యాల కొరత సంగతి నీకు తెలుసు కదా? సముద్రగర్భంలో అనేక రకాలైన ఆహార పదార్థాల వనరులు ఉన్నాయి. అటువంటి దానిమీద పరిశోధన చేసి ఏమన్నా కనిపెట్టగలిగితే, ఇటు దేశానికి సేవ చేసిన వాళ్లమవుతాము; అటు నీకూ నాకూ గొప్ప పేరు వస్తుంది'' అంటూ వితండవాదం లేవదీశాడు రామారావు.

తమ్ముడి కెలా నచ్చచెప్పాలో అర్థం కావడం లేదు లోకేశ్వరరావుకు. తను బి. ఎ. చదువుతుండగా అమ్మా, నాన్నా ఇద్దరూ ఒక్క ఏడాది అటూ, ఇటూగా పి. యు. సీ. చదువుతున్న ఒక్కగానొక్క తమ్ముణ్ణి వదిలి చనిపోయారు. ఆ నాటినుండి ఈ నాటి వరకు తమ్ముడికి ఏ లోటూ రాకుండా చూసుకుంటున్నాడు. లోకేశ్వరరావు భార్య శారదకుకూడా మరిదంటే చాలా ఇష్టం.

తమ్ముడు ఎమ్. ఎస్‌సి. యూనివర్సిటీ ఫస్టుగా పాసయాడని వినగానే లోకేశ్వరరావు ఆనందానికి అంతు లేకపోయింది. అడిగినవాడికి, అడగని వాడికి ఆ సంగతి చెప్పి సంతోషపడ్డాడు.

కానీ, ఆ సంతోషం ఎన్నాళ్లో్ల నిలవ లేదు. పరీక్షా ఫలితాలు తెలిసిన నాలుగు రోజులనుంచి రామారావు

...సడం మొదలుపెట్టాడు. లోకేశ్వర ...పదేశం చేశాడు.

"నాన్నగారు వదిలి వెళ్ళిన ఏభై ఎకరాల మాగాణి ఉంది. ఈ ఆరేళ్ళ లోనూ దీనికి మరో పన్నెండెకరాలు కలిపాను. నువ్వుకూడా వ్యవసాయంలో నాకు తోడుగా ఉంటే ఇంకో పదేళ్ళలో ఈ ఊరు ఊరంతా కొనేయవచ్చు . . . ఒక్క మాట చెబుతాను వినరా, తమ్ముడూ! నేలను నమ్ముకొని చెడిపోయినవాడు ఎవ్వడూ లేడు. కానీ, రీసెర్చిని నమ్ముకొని చెడిపోయిన వాళ్ళు కోకొల్లలు. అలాటివాడు కనీసం ఊరు కొకడైనా ఉంటాడు. నా మాటమీద అంతగా నమ్మకం లేకపోతే నువ్వే స్వయంగా ఓ ఆరు నెలలు కావలసిన సంభారాలన్నీ తీసుకొని [illegible] తెలుసుకురా! . . ఇంకో సంగతి విన్నావా? యూనివర్సిటీల్లో, రీసెర్చిస్కాలర్ల సంఖ్య పెరుగుతున్నకొద్దీ, దానికి సరిసమానంగా పిచ్చాసుపత్రిలోని రోగుల సంఖ్యకూడా పెరుగుతోందట. అందుకని, రాబోయే పంచవర్ష ప్రణాళికలో యూనివర్సిటీ ఉన్న ప్రతి ఊరిలోనూ విధిగా దాని పక్కనే పిచ్చాసుపత్రికూడా కట్టిస్తారట."

ఎన్నివిధాల చెప్పినా రామారావు తన పట్టుదల మానలేదు. తమ్ముడి అభిమతం కాదని వాడిని నొప్పించడం ఇష్టంలేని లోకేశ్వరరావుకు "సరే" ననక తప్పలేదు.

## మొదటి రాత్రి

రామారావు యూనివర్సిటీ కెళ్ళవలసిన రోజు వచ్చింది. వాళ్ళు ఉంటున్నది ఓ మారుమూల పల్లె. అక్కడనుండి ఆరు మైళ్ళ దూరంలో రైలుస్టేషను ఉంది. విశాఖపట్నం వైపు వెళ్ళే రైలు తెల్లవారు ఝామున నాలుగు గంటల కొస్తుంది. ఇంటి దగ్గర నుండి రైలుస్టేషనుకు వెళ్ళడానికి ఎద్దుబండే శరణ్యం.

ఆ రోజు రాత్రి రామారావు నిద్ర పోలేదు. సామాను సర్దుకొనేసరికి పన్నెండయింది. మరో అర గంటలో బయలుదేరితేగానీ తను రైలు అందుకోలేడు.

ఏదో కథల పుస్తకం తిరగేస్తున్న రామారావు పక్కగా పక్కపాడి నములుతూ వచ్చి కూర్చున్నాడు లోకేశ్వరరావు.

"నువ్వు రీసెర్చి చేస్తాననడం బాగానే ఉంది. రీసెర్చి అంటే ఏమిటో, రీసెర్చిస్కాలర్ ప్రొఫెసరు దగ్గర ఎలా మసలుకోవాలో నీకు తెలుసా?"

'అన్నయ్య మళ్ళీ మొదటి కొచ్చా డేమిటబ్బా' అనుకుంటూ తెలీదన్నట్టుగా తల అడ్డంగా ఊపాడు రామారావు.

పుంజుకున్నాడు లోకేశ్వరరావు.

"తమ్ముడూ! నువ్వింకా పసివాడివి. నువ్వు తెలుసుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయి. అవన్నీ చెప్పడానికి నాకు టైమ్ లేదు. అందుకని, రీసెర్చి గురించి కొంత చెబుతాను. మిగిలింది యూనివర్సిటీకి వెళ్ళాక సీనియర్లు చెబుతారు. నువ్వు యూనివర్సిటీలో అడుగు పెట్టగానే పెద్ద గడ్డం పెంచుకొని ఎవరైనా ఎదురుపడితే భయపడి, దూరంగా పారిపోకు. అతగాడే రీసెర్చి స్కాలర్. గడ్డం పొడుగునుబట్టి అతగాడు ఎన్ని సంవత్సరాలుగా యూనివర్సిటీలో పాతుకుపోయాడో చెప్పచ్చు. . . ముందుగా నేను చెప్పే ఈ చిన్న కథ విను. . . అరరే, ఖంగారుపడకు. . . బయలుదేరడానికి ఇంకా చాలా టైముంది" అంటూ సర్దుకు కూర్చున్నాడు లోకేశ్వరరావు.

• • •

"అది కాకులు దూరని కారడవి; చీమలు దూరని చిట్టడివి. పక్కగా కొత్తగా కట్టిన యూనివర్సిటీ. ఆ ప్రదేశమంతా రకరకాల క్రూరమృగాలతో నిండి భయంకరంగా ఉండేది. ప్రస్తుతం యూనివర్సిటీ కట్టించిన తరవాత మరింత భయానకంగా తయారయింది. యూనివర్సిటీ ప్రాంతాలల్లో మనుష్యులతో పాటు కలిసి మెలిసి జీవిస్తున్న జంతువులు పాములు మాత్రమే.

ఇంటిలో వాళ్ళు ఇష్టపడకపోయినా, తాను దేశానికి చేయవలిసిం దెంతో ఉందంటూ, దానికి ముందుగా రీసెర్చి చేస్తానంటూ ఉంగుటూరునుండి ఉంగరాల జుట్టు రాంబాబు వచ్చి ఇంగ్లీషు డిపార్టుమెంటులో రీసెర్చిస్కాలర్‌గా చేరాడు.


చిదిమితే పాలు కారే బుగ్గలతో, అమాయకంగా కనిపిస్తున్న రాంబాబును చూడగానే, ప్రొఫెసరుగారికి అతగాడిమీద ఎనలేని ఆప్యాయం కలిగింది. యూనివర్సిటీలో చేరిన మొదటి రోజున పిలిచి గీతోపదేశం చేశారు.

"చూడు, మిస్టర్ రాంబాబూ! నీ భావిజీవితానికి మొదటి మెట్టు, ఆఖరు మెట్టు ఈ యూనివర్సిటీ. ఇక్కడినుంచి ఒక్కసారిగా బయటి ప్రపంచంలోకి వెళ్ళిపోతావు. కాబట్టి, ఇక్కడ ఉండే రెండు, మూడు. సంవత్సరాలలోనూ నువ్వు చాలా నేర్చుకోవాలి. . . అయినా, భయపడవలసిన పనేం లేదు. నీకు తోడుగా నే నున్నాను. నా మూలంగా నీకు, నీ మూలంగా నాకు పేరు రావాలి."

ఈ మాటలు విన్న రాంబాబు కళ్ళలోనుంచి ఆనందబాష్పాలు రాలాయి. ఆ రోజు రాత్రి నిద్ర పట్టలేదు.

'ఇంత మంచి ప్రొఫెసరు ఉన్న యూనివర్సిటీ ఎంత అదృష్టం చేసుకుందో కదా! అంత మంచివాడు నాకు గైడుగా ఉండడానికి పూర్వజన్మలో నే నెన్ని నోములు నోచానో కదా!' అనుకుంటూ కలతనిద్రతో కలవరింతలతో గడిపాడు. ఆ కలత నిద్రలోనే తనకు డాక్టరేటు వచ్చినట్టూ, పెద్ద రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో ప్రొఫెసరు అయినట్టూ, ఆ తరవాత తన పరిశోధనలకు నోబెల్‌ప్రైజు వచ్చినట్టూ కలలు కన్నాడు.

వారం రోజులు గడిచిపోయాయి. రోజూ డిపార్టుమెంటుకు వెళ్ళడం, ప్రొఫెసరుతో తన సబ్జెక్టు విషయం మాట్లాడటం తప్ప మరేం చేయలేదు. ఈ లోపల అతగాడికి హాస్టలులో చాలామంది స్నేహితులు ఏర్పడ్డారు. రాంబాబు కంటే ముందునుంచి అక్కడ రీసెర్చి చేస్తున్న సీనియర్లు రాంబాబును అతి దయగా



చూసేవారు. అది ఎటువంటి దయ అంటే— 'ఇహ ఈ మనిషి పని అయిపోయింది. రెండు మూడు రోజుల కంటె ఎక్కువ ఉండడు' అని డాక్టరు సర్టిఫికేటు సంపాదించిన పేషెంటును ఎలా చూస్తామో— అలాటిది. ఆ రెండు రోజుల్లోనూ మంచంమీద పడి ఉన్న ఆ మనిషి ఎవరిని ఏమన్నా, ఎవ్వరూ పట్టించుకోరు. అతగాడు కావలిస్తే తన కసితీరా అందర్నీ బూతులు తిట్టచ్చు. ఒక్కరూ పల్లెత్తు మాట అనరు సరికదా, పైగా, "పాపం! సంధి వచ్చినట్టుంది. జాగ్రత్తగా ఎత్తి వీధిలో పెట్టండమ్మా" అంటూ అతి జాలిగా, ప్రేమగా వాడివంక చూస్తారు.

రాంబాబు తను జీవితంలో చేయబోయే పను లేమిటో ఎవ్వరికీ చెప్పకుండా రహస్యంగా దాచుకోలేదు. 'అయ్యో, పాపం! అలాగా!' అన్నట్టుగా మొహం పెట్టి తలఆడిస్తూ వినేవారు స్నేహితులు.

ఒక రోజు రాంబాబు గదిలోకి రాగానే ఆప్యాయంగా కాఫీ ఇప్పించారు ప్రొఫెసరు. ఈయనగారి కో అలవాటుంది. ఏదైనా పెద్ద పని అవతలి వాడికి అప్పగించే టప్పుడు ముందుగా ఓ చిన్న పని ఇచ్చి, అది సరిగ్గా చేయగలడా లేడా అని చూస్తాడు. ఇంటిలో ప్రత్యేకంగా తయారు చేయించిన పంచకోళ్ల కషాయం లాంటి ఆ కాఫీని కప్పు కింద పెట్టకుండా తాగినవాడు గొప్ప మొహమాటస్థుడన్న మాట. అదీ కాకుండా, వశీకరణ మందులేవో అందులో కలుపుతాడని జనాపవాదం. ఈ సంగతి తెలియని రాంబాబు గటగట కాఫీ తాగేశాడు. వెంటనే అందుకున్నాడు ప్రొఫెసరు.

"మిస్టర్ రాంబాబూ! ఇక్కడ రీసెర్చి చేస్తున్న కాలంలోనే నువ్వు చాలా నేర్చుకోవాలని చెప్పాను కదా? ఇంతకు ముందు నువ్వు ఎమ్. ఎ. లో చదివింది మరిచి పోకూడదు. అంతేకాదు, ముందు ముందు నువ్వో ప్రొఫెసరు వవుతావు. అందుకని ఇప్పటినుంచీ నువ్వు విద్యార్థులకు పాఠాలు చెప్పడంలో తర్ఫీదు తీసుకోవడం మంచిది. ఓ చిన్న పని చేద్దామనుకుంటున్నాను. . . ఏమీ లేదు. అప్పుడప్పుడు నా క్లాసులు నీ కిద్దామనుకుంటున్నాను. ఈవేళ పది గంటలకు ఎమ్. ఎ. వాళ్లకు నా క్లాసుంది దానికి నా బదులు నువ్వెళ్లు."

రాంబాబు 'సరే'నంటూ తలఊపాడు. వెంటనే ఓ చిన్న అనుమానం వచ్చింది— 'క్లాసుకు ప్రిపేరు అవకుండా వెళ్లి పాఠం చెప్పడం ఎలా?'— అని. అదే చెప్పాడు. ప్రొఫెసరు కాసేపు ఆలోచించి "అయితే ఓ పని చెయ్యి. ఈ రోజుకు అటెండెన్సు తీసుకు వదిలెయ్యి. రేపటినుంచీ ఈ వారం అంతా క్లాసులు తీసుకో!" అంటూ రాంబాబు కొచ్చిన క్లిష్ట సమస్యను క్షణంలో పరిష్కరించాడు.

అంతే, ఆ రోజునుంచి ఆ క్లాసు రాంబాబును జీళ్లపాకంలా అంటుకుపోయి వదలలేదు.

ఈ పరిస్థితికి ఎవ్వరూ బాధ్యులు కారు. పాపం! ప్రొఫెసరుగారికి క్షణం తీరికఉండదు. రకరకాల పనులతో సతమతమవుతుంటారు. మరుసటి వారం, "నేను కాన్పూరు వెడుతున్నాను, ఈవారంకూడా నీదే ఛాన్సు" అన్నాడు. అలాగే కూతురు పెళ్లి అనీ, మనుమడి బారసాల అనీ, మేనమామ షష్టిపూర్తి అనీ ఓ రెండు నెలలు గడిచిపోయాయి.

"రెండు నెలలు ఒకరు క్లాసు తీసుకొన్న తరవాత ఇంకెవరూ మధ్యలో వచ్చి జోక్యం కలిగించుకోకూడదు. అలా జోక్యం కలిగించుకోవడం అటు విద్యార్థులకు, ఇటు పాఠాలు చెప్పేవాడికి మంచిది కాదు. రాంబాబూ. . . ఈ సంవత్సరం అంతా నువ్వే క్లాసులు తీసుకో!" అన్నాడు ప్రొఫెసరు. విధిలేక, ఎటూ దిక్కు తోచని పరిస్థితులలో తన కిష్టం లేని పని చేయవలసి వచ్చినప్పుడు మనిషిఅన్న వాడు ఎంత బాధ పడగలడో అంతా పడ్డారు ఆయన. అయినా ఇదంతా 'శిష్యుడి మంచి కోసమే కదా!' అన్న సంగతి గుర్తుకొచ్చి ఊపిరి పీల్చుకున్నారు.

ఎలాగూ క్లాసులు తీసుకుంటున్నాడు కనక, విద్యార్థులకు క్లాసు పరీక్షలు పెట్టడం, వాటికి ప్రశ్న పత్రాలు తయారుచేయడం, ఆన్సరు పుస్తకాలు దిద్దడం అంతా రాంబాబు చూసుకోవలసి వచ్చింది. అంతా అయిన తరవాత అటెండెన్సు షీటుమీద, మార్కుల షీటుమీద ప్రొఫెసరు సంతకం చేసేవారు.

అలా మొదటి సంవత్సరం గడిచిపోయింది.

"క్లాసులో చాలా బాగా పాఠాలు చెపుతున్నావటగా, రాంబాబూ! నే నప్పుడే అనుకున్నాను, నువ్వు ప్రతిభ ఉన్నవాడివని" అంటూ ప్రొఫెసరు మెచ్చుకున్నప్పుడల్లా సంతోషపడినా, హాస్టల్‌కు వెళ్లి దిగులుపడేవాడు రాంబాబు. తను వచ్చి సంవత్సరం గడిచిపోయింది. తన పని మాత్రం 'ఎక్కడ ఉన్నావే గొంగళీ అంటే వేసినచోటనే' అన్నట్టుగా తయారయింది. ఇంత వరకు కనీసం 'రీసెర్చి టాపిక్' కూడా నిర్ణయించుకోలేకపోయాడు.

ఈ సంవత్సరమైనా అహోరాత్రాలు కష్టపడా లనుకున్నాడు. అనుకున్నట్టుగా రాత్రింబవళ్లు పని చేయడం మొదలుపెట్టాడు.

ప్రొఫెసరుగారి భార్యకు ఓ చిన్న ప్రింటింగ్ ప్రెస్సు ఉంది. భర్త పలుకుబడి ద్వారా తన ప్రెస్సులోనే యూనివర్సిటీ ఆన్యువల్ మాగజైను, ఇంగ్లీషు జర్నల్, కెమిస్ట్రీ జర్నల్ అచ్చు వేసే పని సంపాదించింది ఆవిడ.

"రాంబాబూ! రేపు నువ్వు ప్రచురించే రీసెర్చి పేపర్లు అన్నీ కలిపి ఒక పుస్తకంగా ఏ పెద్ద పబ్లిషరో ప్రచురించే అవకాశం ఉంది. అప్పుడు నువ్వే ప్రూఫ్ చూసుకోవలసి ఉంటుంది. ప్రెస్సువాళ్లమీదగాని ఆ బాధ్యత వదిలి పెట్టావా, పుస్తకం అంతా అచ్చుతప్పులతో నిండిపోవడమే కాకుండా, రాసిన నీకూ చెడ్డపేరు వస్తుంది. ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే నువ్వు ప్రూఫ్‌రీడింగ్ నేర్చుకోవడం మంచిది. ఈ వాళ్టినుంచి భోజనంచేసి రాత్రి ఎనిమిదింటికల్లా మాఇంటికొచ్చెయ్యి. మా ప్రెస్సులోని ప్రూఫ్ పనంతా చూద్దువుగాని!" తన బాగు కోసం అంత శ్రద్ధ తీసుకుంటున్న ప్రొఫెసరు గారి మాటలు కాదనలేకపోయాడు రాంబాబు. అలా పగలు క్లాసులు తీసుకుంటూ, రాత్రిళ్లు ప్రెస్సులో ప్రూఫ్‌రీడింగ్ చేస్తూ రెండో సంవత్సరం గడిపేశాడు.

రెండు సంవత్సరాలు అవగానే స్కాలర్‌షిప్ ఆగిపోయింది. వెంటనే ప్రొఫెసరుగారు మరో సంవత్సరం 'ఎక్స్‌టెన్షన్' కోసం రాసి తెప్పించారు.

"మిస్టర్ రాంబాబూ! యు హావ్ డిసప్పాయింటెడ్ మీ! ఈ రెండేళ్ల లోనూ ఏమీ చెయ్యకుండా ఎలా ఉన్నావో నా కర్థం కావడం లేదు. నువ్వేదో తెలివిగల వాడివనుకున్నాను. కానీ, నా అంచనా ఇలా తారుమారవుతుందనుకోలేదు. ఎనీవే, కాస్త ఒళ్లు దగ్గర పెట్టుకొని పని చెయ్యి" అంటూ తను చదువుకొనే రోజుల్లో ఎంత బ్రహ్మాండంగా పని చేసేవాడో

చలనచిత్ర రంగంలో
పేరెన్నికగన్న పత్రిక
స్క్రీన్

పాపకు
శరీర
పోషిణి
నౌనెహాల్
బేబీ
టానిక్

గట్టి ఎముకలకు, కండరములకు, ఆరోగ్యవంతమైన పళ్లకు, నిశ్చలమైన జీర్ణశక్తికి అంటురోగములనుండి రక్షణకు, ఆరోగ్యవంతమైన మృదువైన చర్మమునకు. నౌనెహాల్ బేబీటానిక్ మీ పసిబిడ్డ శారీరక మరియు మానసిక అభివృద్ధికి చాల ముఖ్యమైనది. ఎ,సి,డి విటమినుల తోపాటు బి కాంప్లెక్స్ గ్రూపు మరియు నాలుగు ధాతువులు చేరినది.




HDN-1789 TE

వాణిజ్య ప్రకటనలకు
**లోక్ సత్తా**
**ఉత్తమ సాధనం**

**లిట్ క్విజ్ నెం. 99**
**రు. 1,00,000**
ముగింపు తేది: 9—8—72
లిట్‌క్విజ్ సీక్ల్ ఉచిత కాపీ కొరకు వ్రాయండి
**లిట్ క్విజ్ ప్రైవేట్ లిమిటెడ్,**
బొంబాయి - 7.
ఏజంటు: మాడరన్ న్యూస్ ఏజన్సీ,
బకింగ్‌హాంపేట, విజయవాడ.

**శుభవార్త**

*

డాక్టర్లకు సాధ్యంగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్న గను, బలహీనులు బలవంతులుగను చేయబడుదురు. మధుమేహము, రక్తపుపోటు, కుష్ఠు, బొల్లి, కేన్సర్. సంతానము లేనివారుకూడా శ్రీ యోగిగారి కాయకల్ప చికిత్స వల్ల సంపూర్ణ ఫలము బడయగలరు. ఈ చికిత్స వలన దేహములోని వ్యాధులు తొలగిపోవుటయేగాక, నూతన యౌవనము కలుగును. వివరములు కోరువారు పోష్టుసుద్చు లకు రు. 2—00 M.O. పంప వలయును.

**శ్రీ యోగాశ్రమము**
**పెదవాల్తేరు పోష్టు,**
**విశాఖపట్టణము – 3.**

# విజయుని విజయం

## బాలప్రభ

అది అవంతీ రాజ్యాన్ని మాధవుడు పరిపాలిస్తున్న కాలం. మాధవుడు తన చుట్టుపక్కల ఉన్న పది చిన్న చిన్న రాజ్యాలను జయించి, ఆ రాజులను తన సామంతులుగా చేసుకున్నాడు. అంతేకాకుండా వారొక్కొక్కరు ప్రతి సంవత్సరం వెయ్యి బంగారు నాణెముల చొప్పున కప్పం చెల్లించేటట్లు ఒక ఒప్పందంకూడా చేసుకున్నాడు.

ఆ ఒప్పందం ప్రకారం వారందరూ తమ పేర్లు ముద్రించి ఉన్న సంచులలో తమ తమ బంగారు నాణెములను పోసి, ఒక్కసారిగా వాటిని మాధవునికి సమర్పిస్తూ ఉండేవారు. ఒకసారి ఆ విధంగానే వారు ఎవరి సంచిని వారు మాధవునికి సమర్పించారు.

మరునాడు మాధవుడు కొలువు తీరి ఉండగా చినిగిన వస్త్రాలు ధరించిన ఓ వ్యక్తి వచ్చి తనకు తప్పకుండా న్యాయం జరిగేటట్టు చేయవలెనని రాజుని ప్రతిమాలుకున్నాడు. మాధవుడు— "ఇంతకూ జరిగిన వృత్తాంతమేమిటి?" అని ప్రశ్నించిన వెంటనే, ఆ వ్యక్తి— "మీ సామంతులలో ఒకరు నాకు ధనాశ చూపి, మీ కివ్వబోవు వేయి బంగారు నాణెములలో ఒక్కొక్క నాణెం నుండి పావు తులం బంగారం చొప్పున నాచేత తీయించుకున్నాడు. అలా చేయకపోతే నన్ను చంపుతానని బెదిరించాడు. నేను ప్రాణభయంచేత అన్నిటినుంచి ఒక్కొక్క పావు తులం తీసివేసి వానిని మరల నాణెములుగా చేశాను. కాని, ఆ విధంగా చేసిన తరవాత ఆ సామంతుడు నా కిస్తానన్న ధనం నా కివ్వకుండా రాజ్యంలో నుంచి తరిమివేశాడు. మీరు న్యాయవంతులని విని, నాకు తప్పక న్యాయం చేకూరుస్తారనే ఆశతో మీ వద్దకు వచ్చాను" అన్నాడు.

"ఇంతకీ ఆ రాజెవరు?" అని మాధవుడు ఆ వ్యక్తిని ప్రశ్నించాడు. ఆ వ్యక్తి ఆ మనిషి పేరు చెప్పుటకు నోరెత్తాడో, లేదో ఒక కత్తి వచ్చి అతని కంఠంలో గుచ్చుకొంది. పాపం, ఆ వ్యక్తి మరణించాడు.

ఇది జరిగిన ఒక గంటకు ఆ రాజ్యంలోకెల్లా మిక్కిలి ధనవంతుడైన ఒక వర్తకుడు వచ్చి, "మహారాజా! నాకొక కుమార్తె ఉంది. నా కుమార్తెను వివాహమాడుటకు ఎంతోమంది సిద్ధంగా ఉన్నారు. అయితే, నా కుమార్తె తెలివితేటలు గల వ్యక్తినే వివాహమాడుతానని మొండికెత్తింది. నా కుమార్తె వివాహ సమస్య నెట్లా తీర్చవలెనో నాకు అర్థం కావటం లేదు. మీరు నా కుమార్తెకు నచ్చ చెప్పి, ఈ గడ్డు సమస్యనుండి నన్ను గట్టెక్కించండి" అని మనవి చేసుకున్నాడు. రాజు అతనిని మరునాటి ఉదయం రమ్మనమని చెప్పి పంపించి వేశాడు.

## కాపుగంటి లక్ష్మీ పర్వతవర్ధని

రాజు మనస్సులో ఇలా అనుకున్నాడు: 'తనను దగా చేసిన సామంతు డెవరో కనుగొనిన వానికే ఈ వర్తకుని కుమార్తె నిచ్చి వివాహం చెయ్యాలి. కాని, ఈ మోసం చేసిన వ్యక్తిని సులభంగా తెలుసుకొనవచ్చు. అయితే, కొన్ని షరతులు పెట్టి ఈ సమస్యను కష్టతరం చెయ్యాలి. మాధవుడు గణిత శాస్త్రజ్ఞుని పిలిపించి రహస్యంగా అతనితో చర్చలు జరిపాడు. పిదప ఒక షరతు చేర్చి ఈ సమస్యను మరింత గడ్డు గావించారు. ఇంతకూ ఆ షరతుతో రూపకల్పన చెందిన ఆ సమస్య ఏమిటంటే—

"పది సంచు లున్నాయి. ఒక్కొక్క సంచిలో వెయ్యి బంగారు నాణెము లున్నాయి. ఒక్కొక్క నాణెం ఒక తులం బరువు తగ్గి ఉంటుంది. కాని, ఒక సంచిలో మాత్రం బరువు తక్కువగా కలిగి వెయ్యి నాణెము లున్నాయి. ఆ సంచిలోని ఒక్కొక్క నాణెం నుండి ఒక్కొక్క పావు తులం బంగారం తీసివేయబడింది. దీనికై ఇచ్చునటువంటి త్రాసును ఒక్కసారి మాత్రమే ఉపయోగించి, బరువు తక్కువయిన సంచి ఏమిటో కనుగొనాలి. ఈ విధంగా కనుగొన్న వ్యక్తికే ఆ వర్తకుడి కుమార్తెను ఇచ్చి వివాహం చెయ్యాలి."

వర్తకుడు తన కుమార్తెను వివాహమాడుటకు సిద్ధపడిన వ్యక్తులందరు రాజుగారు పెట్టే పరీక్షలో నెగ్గవలసి ఉంటుందని, అలా నెగ్గిన వ్యక్తికే తన కూతురు నిచ్చి వివాహం చేస్తానని ప్రకటించాడు. అందుకు సిద్ధపడి వచ్చిన వ్యక్తులు ముగ్గురే ముగ్గురు. ఆ వచ్చిన ముగ్గురికి ఆస్థాన గణితపండితుడు ఆ సమస్యను వివరించాడు. ఆ ముగ్గురిలో విజయుడు చురుకుదనం కలవాడు. ఆ సమస్యను చూసి తక్కిన

---

వర్షించి, రాంబాబు బద్ధకాన్ని నిరసించి పొమ్మన్నాడు ప్రొఫెసరు.

ఈ సారి రాంబాబు కళ్లలోనుంచి కారింది ఆనంద బాష్పాలు కావు. ప్రొఫెసరుముందు నోరు మెదపకుండా వచ్చేశాడు, 'ఈ రోజునుంచైనా రీసెర్చి చేస్తాను' అనుకుంటూ. రెండేళ్లలో జరగని పని ఒక్క సంవత్సరంలో ఎలా జరుగుతుంది?

ప్రస్తుతం అతగాడు అదే యూనివర్సిటీలో, అదే ప్రొఫెసరు దగ్గర ట్యూటర్‌గా పని చేస్తున్నాడు."

• • •

చెప్పడం ఆపి చుట్ట వెలిగించాడు లోకేశ్వరరావు. కథ వినడంలో లీనమయిపోయిన రామారావు ఎడమ చెయ్యి ముందుకు చాపి గడియారం చూస్తే మూడు అయింది.

"సరే, ఈ రోజుకు బండి ఎలాగూ అందదు. రేపు బయలుదేరి వెళ్లచ్చు, నీ కిష్టమయితే" అంటూ తన గదిలోకి నడిచాడు లోకేశ్వరరావు.

(సశేషం)



(క్రిందటి సంచిక తరువాయి)

రెండవ రాత్రి

సామానంతా ముందు రోజే సర్ది ఉంచడంవల్ల రామారావు హాలంతా హాయిగా నిద్రపోయి రాత్రి పది గంటలకల్లా తయారయి కూర్చున్నాడు. రాత్రి అన్నయ్య చెప్పిన కథ బుర్రలో తిరుగుతూంది. రాంబాబు గురించే ఆలోచిస్తూ కూర్చున్నాడు.

తరిదాపుగా పన్నెండవుతుండగా లోకేశ్వరరావు వచ్చి తమ్ముడి పక్కన కూర్చున్నాడు.

"అంటే, రాంబాబు సంగతి విన్న తరవాతకూడా రిసెర్చి చేయడానికే నిశ్చయించావన్న మాట!"

"అదికాదు, అన్నయ్యా, నువ్వు చెప్పిన కథలో తప్పంతా రాంబాబుదే! ముందుగానే ప్రొఫెసరుతో అటువంటి పనులు చేయనని చెప్పితే సరిపోయేదిగా? అలుసిస్తే పుచ్చుకొనే వాళ్ళు చాలామంది. అటువంటప్పుడు అసలు అలుసిచ్చిన వాడిదే తప్పు" అంటూ వాదనలోకి దిగిన రామారావు అన్నగారు ఫెళ్ళున నవ్వడంతో మాట ఆపేశాడు.

"ఇన్నాళ్ళూ నువ్వేదో తెలివిగలవాడివనుకున్నాను" అంటూ నవ్వు ఆపేసి, చుట్ట వెలిగించాడు లోకేశ్వరరావు. పొగ వదులుతూ, కళ్ళు సగం మూసుకుని చెప్పడం మొదలెట్టాడు.

* * *

"అనగనగా ఒక ఊరు. ఆ ఊరికో యూనివర్సిటీ. యూనివర్సిటీలో అనేక డిపార్టుమెంటులు. అందులో కెమిస్ట్రీ డిపార్టుమెంటు ప్రొఫెసరు శివరావు. అతగాడికి ధర్మరాజు అనే రిసెర్చి స్టూడెంటు.

ధర్మరాజుది ముక్కుకు సూటిగాపోయేమనస్తత్వం అందుకే కాబోలు, ఎమ్. ఎస్‌సి. పాసయేటప్పటికి అతగాడి ముక్కు నున్నగా నాపరాయిలా అరిగిపోయి, అణిగిపోయింది. రిసెర్చి చేసేవాడి పని పుస్తకాలు

# రెండవ రాత్రి

చదవడం, మెటీరియల్ సంపాదించడం, లాబొరేటరీలో పరిశోధనలు చేయడం అని అతగాడి అభిప్రాయం. ఆ తప్పుడు అభిప్రాయంతోనే ప్రొఫెసరు శివరావు దగ్గర చేరాడు. డిపార్టుమెంటులో అడుగు పెట్టిన రోజునుండి తను చదవవలసిన పుస్తకాల పట్టిక (బిబ్లియోగ్రఫీ) తయారు చేయడం మొదలుపెట్టి, అంతటితో ఆగకుండా వాటిని చదవడం మొదలు పెట్టాడు. చదువుతున్నప్పుడు ధర్మరాజుకు లక్షా తొంభై సందేహాలు రావడం మొదలయ్యాయి. వాటన్నింటిని కాగితంమీద రాసుకొని ప్రొఫెసరు గదిలో దూరేవాడు.

ప్రొఫెసరు శివరావు చాలా బిజీ వ్యక్తి. ఆయనగారికి ఏటా పన్నెండు యూనివర్సిటీలనుండి రెండు వేల ఆన్సరు పుస్తకాలు వస్తూ ఉంటాయి దిద్దడానికి. అదీకాకుండా బయటి విద్యా సంస్థలకు వెళ్లి లెక్చర్లు ఇచ్చి గంటకు నలభై రూపాయలు పుచ్చుకుంటాడు.

అంతటి బిజీ మనిషికి ధర్మరాజు సందేహాలతో రాగానే న్యాయంగానే కోపం వచ్చింది. తన స్టూడెంటు బుర్ర ఎంత చిన్నదోనని అంచనా వేయసాగాడు.

'మిస్టర్ ధర్మరాజ్! నేను రిసెర్చి చేస్తున్నప్పుడు ఇటువంటి సందేహాలు ఎప్పుడూ నాకు రాలేదు. ఇంత చిన్న విషయం నీ కర్థం కాలేదంటే నాకు చిన్నతనంగా ఉంది. ముందు నీ గదికెళ్లి మళ్లీ ఓ సారి చదివి వచ్చే సోమవారంనాడు నన్ను కలుసుకో!'' అంటూ తన విద్యార్థి తెలివితక్కువతనానికి బాధపడుతూ నిట్టూర్చాడు.

గదికి వెళ్లిన ధర్మరాజుకు ఆ సందేహం ఓ పట్టాన తీరలేదు. ఎవరికీ—ఆఖరుకు తన ప్రొఫెసరుకుకూడా—రాని సందేహాలు తన కెందుకొస్తున్నాయో అర్థం కాలేదు. అసలు ఏమీ చదవని వాడికి అనుమానాలు రావనీ, చదివినకొద్దీ సందేహాలు పెరుగుతాయనీ అతగాడికి తెలియదు, పాపం! అందుకే పెద్దలన్నారు, 'ఇగ్నొరెన్స్ ఈజ్ బ్లిస్' అని.

ప్రొఫెసరు చదవమన్నాడు కదా అని తనకు అర్థంకాని విషయాలు ఒకటికి పది సార్లు నెమరువేశాడు ధర్మరాజు. అప్పటికీ అర్థంకాక వారం రోజుల తరవాత శివరావు దగ్గర కెళ్లి నిలబడ్డాడు.

అప్పుడు ఆయన ఎగాదిగా చూసి 'మాలిక్యూల్ స్ట్రక్చర్ గురించి అర్థం కాలేదా? అయితే మన లైబ్రరీకి వెళ్లి ఫలానా వాడు రాసిన పుస్తకం చదువు తెలుస్తుంది—అంటూ సాగనంపాడు. సలామంటూ లైబ్రరీకి బయలుదేరాడు ధర్మరాజు. తీరా వెళ్లిన తరవాత ఆ ఫలానా వాడు ఆ ఫలానా పుస్తకం రాయలేదనీ, ఆ ఫలానా వాడు 'క్రిస్టల్ స్ట్రక్చరు'మీద రాశాడని తెలుసుకొని ఇంటిదారి పట్టాడు.

కొన్ని రోజులకు ధర్మరాజుకో చిన్న అనుమానం రావడం మొదలయింది. 'కొంప తీసి ప్రొఫెసరుకు కూడా తెలియదేమో?'

ఆ సంగతి నిజమా, కాదా అని తేల్చుకోవాలంటే ఒకే ఒక మార్గముంది. అదేమిటంటే, రోజూ ప్రొఫెసరుతో సబ్జెక్టు గురించి మాట్లాడటమే! అదే చేశాడు ధర్మరాజు.

'ఇహ ఇతగాడి కిది కాదు పని' అనుకున్నాడు శివరావు. పెద్ద పరీక్ష అయిపోగానే తన కొచ్చిన ఆన్సరు పుస్తకాలలోంచి అయిదు వందలు ఇచ్చి దిద్దమన్నాడు. ధర్మరాజు కిది నచ్చలేదు.

"యూనివర్సిటీవాళ్లు మిమ్మల్ని ఎగ్జామినర్‌గా






అనన్య సామాన్య ప్రచారంగల
తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధవైద్యము



దిగులు పడవద్దు. దృష్టి, నరముల బలహీనత యువ్వనశక్తి గురించి, ఉబ్బసము (దమ్ము) కుష్టు, బొల్లి, చర్మ వ్యాధులు, కడుపులో నొప్పి, నెప్పుడు మొదలగు వాటికి నమ్మకంగా చికిత్స చేయబడును. మాకు వ్రాయండి.

శ్రీ బాలాజీ వైద్యశాల,
డా॥ ఎ. కుమారస్వామి దేవర, ఫోన్: 551, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్ మద్రాసు-17.

Suvarna

శుభవార్త

శరీరంలో ఏ భాగంలో ... బాధపడు తున్నా, అన్ని మొండి వ్యాధులకు డాక్టర్. ... గారి ...



రావూస్ ప్రోడక్ట్సు
హైదరాబాద్-4. ఫోన్: 38498

చేసి పేపర్లు పంపారు. అవి నేను దిద డం అధర్మం; మీరు దిద్దడం ధర్మం. ఎవరి డ్యూటీ వాళ్ళు చేయవలసిందే!" అంటూ పెద్ద ధర్మోపన్యాసం ఇవ్వడం మొదలుపెట్టాడు.

శివరావుకు అరికాలి మంట నెత్తికెక్కింది. కళ్ళెగ రేశాడు, ధర్మరాజు చూడకుండా. అంతలోనే సర్దుకొని నవ్వుతూ, "ఈ యూనివర్సిటీల వాళ్ళు నా ప్రాణాలు తీస్తున్నారయ్యా! 'వద్దు బాబో' అంటే వినకుండా అందరూ నాకు పేపర్లు పంపేవాళ్ళే! ఏదో, నీకూ పేపర్లు దిద్దడంలో అనుభవం వస్తుంది కదా అని చెప్పాను. నీ కిష్టం లేకపోతే సరే. . . అన్నట్టు వచ్చే మార్చిలో బొంబాయిలో కాన్ఫరెన్స్ జరుగుతూంది. దానికి నువ్వో రీసెర్చి పేపరు తయారు చేయాలి!" అన్నాడు.

'సరే' నంటూ తలఊపి బయట పడ్డాడు ధర్మరాజు. ఇహ పనిమీద కూర్చున్నాడు. మరొకడి సహాయం లేకుండా 'రేడియేషన్ — కెమికల్ సింథసిస్ ఆఫ్ మెటీరియల్స్ అట్ లిక్విడ్ నైట్రోజన్ టెంపరేచర్' మీద పరిశోధనా పత్రం (రీసెర్చి పేపరు) తయారు చేసి శివరావుకు చూపించాడు.

శివరావు రీసెర్చి పేపరు టైటిల్, రాసినవాడి పేరు చదివాడు. వెనక్కి తిప్పి చూశాడు. ఆ తరవాత మధ్యపేజీ తీసి కాసేపు చదివాడు. తిరిగి అందిస్తూ, "అంతా బాగానే ఉంది, ధర్మరాజూ! నువ్వో చిన్న పని చేయడం మరిచిపోయావు. ఈ పరిశోధనాపత్రం తయారుచేసిన వాడివిగా నీ పేరుంది. నీ పేరుకు ముందుగా నా పేరు పెట్టడం మరిచిపోయావు. ఇది నీ మొదటి తప్పుగా భావించి వదిలేస్తున్నాను. వెంటనే టైపిస్టు దగ్గర కెళ్ళి మొదటి పేరు నాది, రెండవదిగా నీది టైపు చేయించి తీసుకురా!" అంటూ టేబుల్‌మీదున్న ఫైలు తీసుకుని, దాంట్లో బుర్ర దూర్చాడు.

దిమ్మెరపోయాడు ధర్మరాజు. పేపరు తయారు చేసింది తను. ప్రొఫెసరు దగ్గరనుండి కనీసం సలహా కూడా తీసుకోకుండా మూడు నెలలు అహోరాత్రాలు కష్టపడి తయారుచేశాడు. 'ఇదేమిటి! ఈయన ఇలా అంటున్నాడు ఇప్పుడు?'

'వెళ్ళకుండా నువ్వింకా ఇక్కడే ఉన్నావా?' అన్నట్టు చూస్తున్న శివరావును గమనించి గొంతు సర్దుకున్నాడు ధర్మరాజు.

"మీరు చాలా ఫన్నీగా మాట్లాడతారు, సార్! నేను తయారుచేసిన పేపరు బాగోలేదని ఎగతాళి చేస్తున్నారా? లేకపోతే దీనిమీద మీ పేరెలా వస్తుంది, సార్?"

ఈ సారి శివరావు దెబ్బతిన్నాడు. "చూడు, మిస్టర్ ధర్మరాజూ! రీసెర్చి స్టూడెంటు రాసిన ప్రతి పేపరు మీద విధిగా గైడు పేరుండాలి. అది సంప్రదాయం. ఇదంత మంచిదని నేనూ అనుకోను. కానీ, నువ్వు నేనూ కొత్తగా పెట్టని సంప్రదాయాన్ని మార్చడానికి నువ్వెవరూ, నే నెవరూ?. . . కాబట్టి వెధవ ప్రశ్న వేయక వెంటనే పేరు మార్పించే పని చూడు!"

ససేమిరా అంటూ మొండికేశాడు ధర్మరాజు.

"సంప్రదాయం మంచిది కాదని అనుకున్నప్పుడు, దాన్ని మార్చడంలో తప్పేముంది, సార్? అలా మార్చక పోబట్టే కదా మన దేశం ఇలా తగలడింది అని పెద్ద పెద్ద సంఘ సంస్కర్తలు అంటుంటారు. . . ఇటువంటి పనికిమాలిన సంప్రదాయాలన్నింటినీ మీరూ, నేనూ కలిసి మార్చేద్దాం. మీ సహకారం నా కెప్పుడూ ఉంటుందని ఆశిస్తున్నాను" అంటూ చరచరా గదిలో నుంచి బయటికి వచ్చి ఎవరి వంకా చూడకుండా పెద్ద పెద్ద అంగలేసుకుంటూ వెళ్ళిపోయాడు.

శివరావు గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది. గత అయిదేళ్ళుగా తన పేరుమీద ఇరవై పేపర్లు ప్రచురించాడు. ఇన్నాళ్ళకు మూర్ఖపు ముండాకొడుకు తగిలాడు.

ధర్మరాజును కాన్ఫరెన్సుకు వెళ్ళనీయకుండా చేయడానికి ప్రయత్నించి గెలిచాడు శివరావు. కానీ, మరో నాలుగు నెలల్లో అదే పేపరు ఒక ఫారిన్ జర్నల్‌లో చూసిన శివరావుకు కళ్ళు బైర్లు కమ్మాయి. ఇహ ఈ సంవత్సరానికి తన పేరుమీద రీసెర్చి పేపరు ప్రచురించబడుతుందన్న ఆశ పోయింది.

* * *

"ధర్మరాజుకు పిహెచ్. డీ. వస్తుందంటావా?" అన్నాడు లోకేశ్వరరావు పొగాకు కాడ తుంచుతూ, శ్రద్ధగా వింటున్న రామారావుతో.

రామారావుకు,ధర్మరాజు పెద్ద హీరోలా కనుపించాడు. 'ఎప్పుడూ సత్యమే జయిస్తుంది' అని చెప్పే సినిమాలు, నవలలకు అలవాటుపడ్డ రామారావు తడుముకోకుండా— "అహా. తప్పకుండా!" అన్నాడు.

విద్యార్థి తెలివి తక్కువతనం చూసి తన బుద్ధి కుశలతకు మురిసిపోయే బడిపంతులులా చిరునవ్వు నవ్వాడు లోకేశ్వరరావు.

"అక్కడే పప్పులో కాలేశావు. నువ్వు ఇంటిలో భోజనాల దగ్గర పప్పులో చేయి వేస్తావు. బయట ఇటువంటి సమయాల్లో కాలు వేస్తావు. అందుకే నిన్ను పప్పు వాడకం తగ్గించమన్నది. అది సరేగాని, ముందు ధర్మరాజు సంగతి విను.

"నువ్వనుకుంటున్నట్టే ధర్మరాజు రెండేళ్ళ లోనే థీసిస్ పూర్తిచేశాడు. ప్రొఫెసరు శివరావు 'థీసిస్ అంతా తప్పుల తడక. అది పూర్తిగా తిరిగి రాయాలి' అని రిమార్కు రాశాడు. గైడు అంగీకారం లేనిదే థీసిస్ ఫర్వార్డ్ చేయడానికి వీలులేదు కాబట్టి, ధర్మరాజుకు ఇప్పటికీ పిహెచ్. డి. రాలేదు. ప్రస్తుతం ఎక్కడో ఓ చిన్న ఉద్యోగం వెలగపెడుతున్నాడు."

అసలు సినిమాకు ముందు చూపే న్యూస్ రీలులోని 'ధర్మమేవ జయతే' అనే మొహరు రామారావు కళ్ళ ముందు మెరిసి మాయమయింది.

"ఇదంతా కల్పించి చెపుతున్నావు. రీసెర్చి స్కాలర్స్ రాసిన పేపర్లమీద తమ పేర్లు వేయించుకొనే ప్రొఫెసర్లు, అలా చేయలేదని పగపట్టే వాళ్ళు ఉంటారని నేను నమ్మను. అంతా ఉత్తిదే!" ఉత్సాహం తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తూ అన్నాడు రామారావు.

"నేను యూనివర్సిటీలో చేరి రీసెర్చి చేయలేదు కానీ, తమ్ముడూ, ఇటువంటి విషయాలమీద ఇంట్లో కూర్చొని చాలా పరిశోధన చేశాను. నువ్వు హెచ్. జి. వెల్స్ రాసిన 'ఇన్విజిబుల్ మాన్' నవల చదివావా? అందులోని ప్రొఫెసరు తనను తాను అదృశ్యం చేసుకొని నానా కష్టాలు పడింది ఎందుకంటావు? ఇటువంటి ఛండాలం గురించే! అంటే, ఆ కాలంనుంచి గైడు తన స్టూడెంటు రాసిన రీసెర్చి పేపరు దొంగిలించడం, లేకపోతే బలవంతాన దానిమీద తన పేరు వేయించుకోవడం జరుగుతోం దన్న మాట!"

"అయినా, థీసిస్ తప్పులతడక అన్న ప్రొఫెసరు దాన్ని ఎలా సరిచేయాలో చెప్పకపోతే ఎలా?" నిరుత్సాహ పడ్డాడు రామారావు.

"సరిచేయడానికి ఆ ప్రాబ్లమ్ గురించి ప్రొఫెసరుకు తెలిస్తే కదా! తప్పు లెంచడానికి వాటిని సరిదిద్దే జ్ఞానం అవసరం లేదు. 'ఆయనే ఉంటే మంగలా డెందుకు?' అన్నట్టు ఆమాత్రం తెలివి శివరావు కుంటే, మిస్టర్ ధర్మరాజు ఏ నాడో డాక్టరు ధర్మరాజు అయ్యేవాడు."

"గైడు తనమీద అనవసరంగా కక్ష కట్టాడు కాబట్టి, మరో గైడు కింద పని చేయడానికి అనుమతించ వలసిందిగా డాక్టరల్ కమిటీతో చెప్పి గైడును మార్పించు కుంటే సరిపోతుందిగా?" అజ్ఞానం వెలిగక్కాడు రామారావు.

"నువ్వు 'ప్రొఫెషనల్ ఎటికెసీ' అన్న మాట వినే ఉంటావు. అవతలివాడు తప్పు చేస్తున్నాడని తెలిసీ, అదే వృత్తిలో ఉన్న మరొకడు నోరు మూసుకోవాలి. అంతేకాని, కల్పించుకోకూడదు. అప్పుడే ఆ వృత్తికి మర్యాద ఉంటుంది. ప్రొఫెసరు శివరావు ధర్మరాజును అన్యాయం చేస్తున్నాడని తెలిసినా, ప్రొఫెషనల్ ఎటికెసీ మూలంగా ఎవరూ కలిగించుకోకూడదు గనుక, మరో ప్రొఫెసరు ఎవ్వరూ ధర్మరాజును తన స్టూడెంటుగా తీసుకోవడానికి ఒప్పుకోడు. అదీ సంగతి. . ."

ఆ రోజే బస్తీలో ఉన్న రిపేరుషాపు చెరసాలనుండి బయటపడ్డ గోడగడియారం ఠంగు ఠంగు మంటూ మూడు పొర్లు కొట్టడంతో లోకేశ్వరరావు వాక్ప్రవాహానికి ఆనకట్ట పడింది. మెల్లిగా లేచి పడకటింటి వేపు దారి తీశాడు. రామారావు కుర్చీలోనే జారగిలబడి, రాని నిద్రను తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయసాగాడు.

## మూడవ రాత్రి

యథాప్రకారం రాత్రి పన్నెండయే సరికల్లా లోకేశ్వరరావు చుట్టతో ప్రత్యక్షమయాడు. గత రెండు రోజులనుంచి రామారావు కొద్దిగా అయోమయ పరిస్థితిలో పడ్డాడనే చెప్పాలి.

"తమ్ముడూ! 'కథలు చెప్పి రోజులు దాటేస్తున్నా డేమిటి' అని అనుకోకు. నాన్నగారు నా మీద వదిలి వెళ్లిన బాధ్యత సామాన్యమయినది కాదు. అందువల్ల, నువ్వు చేసే ప్రతి పని గురించి నిశితంగా ఆలోచించవలసి వస్తోంది. . . అన్నట్టు నీకు సుబుద్ధి, కుబుద్ధిల కథ తెలుసా?"

ఆశ్చర్యపడ్డాడు రామారావు. "సుబుద్ధి, కుబుద్ధి? అవేం పేర్లు?"

"అహ! మరేం లేదు! ఎప్పుడూ మూర్తి, శివరావు, సుబ్బారావు అని చెప్తుంటే వినుగు పుట్టుకొస్తుంది కదా అని వెరైటీ కోసం ఈ రకం పేర్లు పెట్టాను... పోనీ, నీ కంతగా ఇష్టం లేకపోతే, ఈసారి కథకి మామూలు పేర్లే వాడదాం! సరేనా?"

అన్నగారు కథ చెప్పే మూడ్‌లోకి వెళ్లిపోవడంతో రామారావు చేసేది లేక, నోరు మూసుకుని, చెవు లప్పగించి వినసాగాడు.

* * *

ఆరు సముద్రాల అవతల, ఏడవ సముద్రం దగ్గరగా ఒక యూనివర్సిటీలో ప్రొఫెసరరు కుబుద్ధి కామర్స్ డిపార్టుమెంటు హెడ్‌గా ఉన్నాడు. ఈయనకు దేశం మొత్తంమీద అరచేతి మందాన పేరు ఉంది. ఆ సంగతి అందరకూ తెలియడానికా అన్నట్టు, ఎప్పుడూ మొహంమీద అరచేతి మందాన పౌడరు పూసుకుంటాడు. అమెరికా, ఇంగ్లండులలో చదువు కొని, 'పిహెచ్. డి.' రాగానే మాతృదేశానికి సేవ చేయాలంటూ వచ్చి యూనివర్సిటీలో స్థిరపడ్డాడు. సంవత్సరానికొకసారైనా విదేశాలకు వెళ్లి అక్కడ జరిగే రీసెర్చి గురించి విశేషాలు సేకరించి తెస్తుంటాడు. అతగాడు ఛప్పన్నదేశాలు తిరిగిన మనిషి. కానీ, ఛప్పన్న భాషలు మాత్రం రావు. ఇంగ్లీషు తప్ప మరొకటి ఉన్నట్టుకూడా ఆయనకు తెలియదు, ఇండియాకు తిరిగి వచ్చేవరకు.

గత అయిదేళ్ల లోనూ దరిదాపుగా ఎనిమిది మంది ఆయన దగ్గర పని చేసి డాక్టరేటు పుచ్చుకు వెళ్లారు.

కొత్తగా సుబుద్ధి అనే రీసెర్చిస్కాలర్ డిపార్టు మెంటులో అడుగు పెట్టాడు. ఒక్కగానొక్క నలుసవడం మూలాన కొడుకును తల్లితండ్రులు వెన్నపూస మీద పెంచారు. బాగా దగ్గరనుండి చూస్తే అతగాడి కుడి చెయ్యి ఎడమ చెయ్యి కంటే లావుగా ఉంటుంది. చిన్నప్పుడు సుబుద్ధి నాన్న ఎడమ చేతికి, అమ్మ కుడి చేతికి వెన్నపూస పట్టించి, స్నానం చేయించేవాళ్ళు. ఆ తరవాత అతని నాన్నగారు ఆఫీసుకు వెళ్లిపోగానే, అమ్మగారు తన వాటా కుడి చేతికి మరోసారి వెన్నపూస పట్టించేది. అందువల్లనే అతగాడి కుడిచేయి ఎడమ చేతికంటే లావుగా ఉంటుంది.

అలా చిన్నప్పటినుండీ వెన్నపూసమీద పెరిగాడేమో, సుబుద్ధి కళకళలాడుతూ, కాగితం పాకెట్టులో నుంచి అప్పుడే బయటపడ్డ లక్స్ బిళ్లలా తళతళ లాడుతూ ఉండేవాడు. ఒక్క మాటలో చెప్పాలంటే ఎల్లప్పుడూ పౌర్ణమినాటి చందమామలా ఉండేవాడు (అంటే, ముఖం అంతా గంట్లు ఉంటాయని కాదు).

చందమామ లాంటి సుబుద్ధికి సూర్యుడిలాటి

ఉండి మంటపం - శ్రీశైలం
ఫోటో— ఎ. ఎ. వి. శర్మ (స్టూడియో)





కుబుద్ధి గైడు. డిపార్టుమెంటులో చేరగానే ఆప్యాయంగా తన స్టూడెంటును చూసి రీసెర్చి అంటే ఏమిటో, అది ఎలా చేయాలో చెప్పసాగాడు కుబుద్ధి.

"మిస్టర్ సుబుద్ధీ! నువ్వు 'లాంగ్‌టర్మ్ ఫైనాన్స్' మీద రీసెర్చి చేసాననడం చాలా బాగుంది. అది నా కిష్టమయిన టాపిక్‌కూడా. మొదటి సంవత్సరమంతా లైబ్రరీలో కూర్చొని 'లాంగ్‌టర్మ్ ఫైనాన్స్' మీదున్న పుస్తకాలన్నీ చదివేసేయి. సంవత్సరం ఆఖరయ్యేలోగా రీసెర్చిటాపిక్ నిర్ణయించుకోవాలి. రెండో సంవత్సరం అంతా ఆ టాపిక్‌మీద కూర్చో! మూడో సంవత్సరం మొదటి మూడు నెలలు థీసిస్ రాసెయ్యి. అదంతా చదవడానికి నాకు మూడు నెలలు పడుతుంది. ఆ మిగతా ఆరు నెలలు నీ థీసిస్ టైపు చేయించడం, బైండు చేయించడం సరిపోతుంది. టైపు చేయడానికి మన డిపార్టుమెంటులోనే దీర్ఘబాహుడు, హ్రస్వబాహుడు, దీర్ఘ అంగుళీయుడు ఉన్నారు. కాదంటావా, రామా నగరం మూలలో మరొకడున్నాడు. ఇహపోతే, బైండింగ్ చేయడానికి సీతానగరంలో మందబుద్ధి అని ఒకడు ఉన్నాడు. నా దగ్గర డిగ్రీలు పుచ్చుకున్న రీసెర్చి స్కాలర్స్ అందరూ అక్కడే బైండ్ చేయించుకొనే వాళ్ళు. . . ఆఁ మరొక్క సంగతి. థీసిస్ టైపు చేయించేటప్పుడూ. . ."

ఇలా ఓ పదిహేను నిమిషాలు మాట్లాడిన తరవాత సుబుద్ధికి తెలిసిందేమిటంటే, రీసెర్చి చేయడంలో

# ఉత్తరాలు

'శారద' ముఖచిత్రంతో వెలువడిన 2—8—72 నాటి ఆంధ్రప్రభ, లవ్‌లీ! సమంజసమైన 'సిమ్లా ఒప్పందం' 'సంపాదకీయం' మధురమైన 'మాణిక్య వీణ' మహత్తరంగా ఉన్నాయి. కథలు కమ్మగాను, సీరియల్స్ స్వీట్‌గా, మిగిలిన ఫీచర్స్ ఫైన్‌గా ఉన్నవి.

అష్టపదితో ఆరంభమై, బలమైన కథతో గంభీరమైన సన్నివేశాలతో, గమ్మత్తుగా నడిచిన హిమ బిందు మరణంతో ముగిసి, పాఠకుల కనుదోయి చెమర్చేలా చేసిన 'గాజు బొమ్మ' గ్రాండ్‌గా ఉన్నది. ఈ సారి మీరు సెలక్టు చేసిన ప్రచురించిన, బహుమతి పొందిన నవలలు 'అన్వేషి', 'గాజుబొమ్మ' చాలా చక్కగా ఉన్నాయి. మరి మూడవ బహుమతి పొందిన నవల ఎలా ఉంటుందో చూడాలి మరి!

—పాలపర్తి శ్రీరంగ ( గుడివాడ )

• • •

ఈ వారం 'మాణిక్యవీణ' పాఠకులకు ఆలోచనా ప్రేరకంగా ఉన్నది. "మన దేశం, మన దొరతనం, మన సరకు, మన ఇరుగు పొరుగులు అన్న భావం ఇరవై అయిదు ఏళ్ల స్వరాజ్యం, స్వపరిపాలనలో ఉన్నా ఏర్పడ లేదంటే పాదుకొనలేదంటే ఇక అదెప్పటికి రూపొంద గలదు?" ప్రతి ఒక్క భారతీయ పౌరుడూ తన హృద యాన్ని సూటిగా ప్రశ్నించుకోవలసిన ప్రశ్న ఇది! నిజానికి పైన అధికారవర్గంలోని వారికే అటువంటి విచక్షణ లేనప్పుడు, వారి క్రింద మనవారిని మనం మోసగించడం, మనలను మనం మోసగించుకోవడమే, అని తెలుసుకోలేని అమాయక పౌరులు ఉన్నప్పుడు ఈ 25 ఏళ్ల స్వరాజ్య స్వపరి పాలనకు అర్థం కొన్ని యుగాల తరవాతనే దొరుకుతుందేమో. నిజాయితీ అన్నది పౌరులలోనే కాక, అధికారవర్గంలో కూడా నిలిచిపోవాలి. ఇరువురి బాధ్యతలు ఒకే ధ్యేయాన్ని గమ్యం చేసుకొని సాగిపోవాలి. అప్పుడే అనుకున్నది సాధించి నీతి, నిజాయితీకి ప్రతీకగా నిలిచిపోగలం.

—వంశీప్రియ ( పాలవంచ )

• • •

యలమంచిలి ఝాన్సీగారి 'గాజుబొమ్మ' సీరియల్ చిట్టచివరికి చాలా విషాదంతో ముగిసింది. అందులో హిమబిందు పాత్ర హిమాలయ పర్వతం అంత బరువైనదిగా ఉంది. ఆమెయొక్క అందాన్ని అంతగా ప్రేమించి, అనురాగము, మమత, మమకారము, సౌందర్యంకోసం ఆరాటపడే శ్యామ్‌కు ఆవిధంగా అన్యాయం చేయడం రచయిత్రి గారికి న్యాయంకాదు. 'హిమబిందు' చివరికి కన్నీటి బిందులా మారిపోయి, సామాన్య స్త్రీలా కాక ఉత్తమ వనితలా మాసిపోయింది. ఆమె పాత్ర ( హిమబిందు ) చాలాకాలం వరకు చిర స్థాయిగా పాఠక హృదయాలలో నిలిచిపోతుందని తలంచు చున్నాను.

—గొందేశి పోలాపురి ( కొత్తగూడెం కాలరి )

• • •

యలమంచిలి వారి 'గాజుబొమ్మ' సీరియల్ అనుకున్నట్టే ముగిసినా అంత తొందరగా ముగుస్తుం దనుకోలేదు. గాజుబొమ్మ కేవలం చూసి ఆనందించ డానికి 'షో'కేసుల్లో పెట్టుకోడానికి పనికివస్తుంది. ఏమాత్రం ఏమరి చేజార్చినా పగిలి ముక్క లవుతుంది. అతికినా అతకదు. అటువంటి గాజుబొమ్మ ( హిమ బిందు ) ముందే తన వల్ల సుఖం ఉండదని చెప్పి నప్పటికి వినకుండా ప్రేమించి పెళ్లిచేసుకున్న శ్యామ సుందర్ చే జేతులా తొందరపడి గాజుబొమ్మని పగుల గొట్టుకున్నాడంటే నిజానికి బాల బాధగా ఉంది. అంతకంటే దురదృష్టవంతుడు మరొకడు ఉండ బోడేమో! అతని స్థితి ఆలోచించడానికే భయంగా ఉంది. 'ఝాన్సీ లక్ష్మి' గారు కావాలనే పేరుకోసం విషాదం చేశారు. లేకపోవే అప్పుడే రావాలా వెధవ 'హార్టు ఎటాక్' మా హిమబిందుకి. ఏమంటారు! మీరే చెప్పండి?

—రాఘవేంద్రరావు, ఎ. జి. కళ్యాణి.
( మంగళగిరి )

• • •

సుమారు రెండు నెలల పాటు మా ( మీ ) ప్రభ ద్వారా ఎంతో సంబర పరచి ఆనంద పరవశులు గావిం చిన హిమబిందు ( గాజుబొమ్మ ) ఇంత స్వల్పకాలం లోనే అయిపోతుందని నేను ఆశించలేదు. చక్కని శైలితో మధ్య మధ్య భారత, రామాయణ పద్యాలతో నవ్యమైన, సరళమైన అలంకారాలతో మనోరంజకంగా మలచిన 'గాజుబొమ్మ'ను ఇలా చివరకు పగిలిపోయి నట్లుగా చిత్రీకరించటంలో రచయిత్రి యలమంచిలి ఝాన్సీ లక్ష్మిగారి ప్రతిభ మరొక మెట్టు పెరిగింది.

—గాదె సుబ్బారావు ( బరంపురం—4 )

• • •

ఈ వారం ( 2—8—72 ) ప్రభ ఇంటికి చేరుకోగానే ముందుగా గాజుబొమ్మ చదివిన తరవాత మనస్సు బాధనిపించింది. "ప్రేమిస్తున్నాను కానీ నీకు భార్యను కాలేననేమో? మనం స్నేహితులుగా ఉండిపోతే బాగుండేది" ఈ ఊహ హిమబిందులో ఉన్నట్టుగానే శ్యామ్ ఊహ కూడా ఇటువంటిదై ఉంటే గాజుబొమ్మ పగలక శాశ్వతంగా ఉండిపోయేదేమో ననిపించింది. మనిషిని గాజుబొమ్మని చేసివేస్తుంది. చిన్న తాకిడికే పగిలి ముక్కలై పోతుందా బొమ్మ అన్న డాక్టరు మాటలు చదివిన తరవాత నా మనస్సును ఉపశమనము చేసుకున్నాను.

—సీతాల మహేశ్వరరావు ( ఆలుగడ్డ బావి )

• • •

2—8—72 సంచికలో ముగింపైన 'గాజు బొమ్మ సీరియల్ ముగింపు ఆకర్షించుకోలేక పోయింది. చివరి వరకూ ఏం జరుగుతుందీ అన్న ఉత్సాహ కలి గించినా పాఠకులు ఊహించుకున్నది. చివరివరకూ ఏం జరుగుతుంది అన్న ఉత్సుక కల్గించినా పాఠకులు ఊహించుకున్నది నిజమై పోవడంలో అసంతృప్తి పొందుతారు. నవలలో హిమబిందు మనసులో జరిగే సంఘర్షణను భాషలో పెట్టడంలో నవలకు ప్రాధాన్యత లభించింది గాని కొన్ని నవలంతా హిమబిందు డైరీ చదవక పోవడం, అదే చివరి దశలో సమయా సంద ర్భాలు లేకుండా చదవడం లాంటివి, శ్యామ్‌లో నవలంతా వెదికినా కనిపించని మోహావేశం పెళ్లి అయ్యాక హిమబిందుకోసం పడేపాట్లు హద్దులు మీరాయి. ఏమైనానా మన ద్వితీయ బహుమతి పొందడం రచయిత్రి అదృష్టం అనాలి.

శేషాద్రి ( బొంబాయి )

• • •

నటి ఊర్వశి 'శారద' ముఖచిత్రంతో వెలువడిన ఈ వారం ( 2—8—72 ) ప్రభ అత్యంత ఆకర్ష

---

చెప్పాడు. గంగాభవాని లేని జీవితం చీకటన్నాడు. గురువు గారి కూతురు చెల్లెలితో సమానం కాబట్టి తనను క్షమించమన్నాడు.

సుబుద్ధి చెప్పినదంతా పూర్తిగా విని కదలకుండా కూర్చున్నాడు కుబుద్ధి. అయిదు నిమిషాల తరవాత నిట్టూర్చాడు.

"ఓ. కే, సుబుద్ధీ! నీ గురించి నే నేదో కలలు కన్నాను. మ ప్పేదో చిన్న వయస్సులోనే ప్రొఫెసరు వయి నాకు పేరు తెస్తావనుకున్నాను. . . సరేలే, అంతా విధివ్రాత."

మరో రెండు నెలలకల్లా కుబుద్ధి కుమార్తె చారుమతి పెళ్లి మరో సుబుద్ధుడితో జరిగింది. మరో నాలుగు నెలలకల్లా సుబుద్ధి థీసిస్ అప్రూవ్ అయి 'పిహెచ్. డి.' వచ్చింది. ప్రొఫెసరు కుబుద్ధి మాత్రం కాలిఫోర్నియా యూనివర్సిటీకి వెళ్లలేదు.

డాక్టరేటు వచ్చిన ఆరేళ్ల దాకా సుబుద్ధి ట్యూటరుగా ఉండి, సరిగ్గా ఆరు నెలల క్రితం అసోసియేట్ లెక్చరరు అయ్యాడు. ప్రొఫెసరు కాదుగదా, కనీసం లెక్చరరు అయ్యే అవకాశంకూడా కనుచూపుమేర దూరంలో కనిపించడం లేదు.

• • •


గడియారం ఠంగుమంటూ ఒకసారి మోగింది. 'అమ్మయ్య! ఈ రోజుకైనా కథాకాలక్షేపం త్వరగా ముగిసింది' అనుకుంటూ రామారావు గడియారం వంక చూస్తే, అది మూడున్నర చూపిస్తూంది.

"డాక్టరేటు వచ్చిన తరవాత ఆరు సంవత్సరాల వరకూ ప్రమోషన్ రాకపోతే, సుబుద్ధి అక్కడే ఉండటమేమిటి? ఇంకో చోట ఉద్యోగం చూసుకు పోవచ్చుగా?" తప్పంతా సుబుద్ధిదే అన్నట్టుగా మాట్లా డాడు రామారావు.

"కుబుద్ధికి దేశం అంతటా అరచేతి మందాన పేరుందని చెప్పాను కదా! అతగాడు తన పలుకుబడి అంతా వినియోగించి సుబుద్ధికి ఇంకెక్కడా ఉద్యోగం దొరక కుండా చేశాడు. దాని కోసమే విజిటింగ్ ప్రొఫెసరుగా అమెరికాకుకూడా వెళ్లకుండా కూర్చున్నాడు."

ఆవలిస్తూ లేచి నిలబడ్డాడు లోకేశ్వరరావు.

(సశేషం)



(క్రిందటి సంచిక తరువాయి)

## నాలుగవ రాత్రి

అర్ధరాత్రి పన్నెండు గంటలు. వెన్నెల రోజులేమో, చంద్రుడు పగలబడి నవ్వుతున్నాడు. వరండాలో కూర్చున్న రామారావుకు ప్రహరీగోడకు దగ్గరగా ఉన్న పశువుల కొట్టంలో గడ్డి నెమరువేసుకుంటూ పడుకున్న ఎడ్లు, గేదెలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓ మూలగా ఇటూ అటూ తిరుగుతూ ఒక తెల్లటి ఆకారం అస్పష్టంగా కనిపించింది. ఉలిక్కిపడ్డాడు... "ఆ ఆకారం దొంగా? లేకపోతే. . .?" కన్నార్పకుండా అటే చూస్తున్న రామారావు వేపే నడిచి వస్తున్న ఆ ఆకారం పశువుల కొట్టం దాటగానే లోకేశ్వరరావుగా మారిపోయింది.

బుజంమీదఉన్న కండువా దులుపుకుంటూ తమ్ముడి వేపు చూశాడు.

"ఊఁ! నువ్వు డాక్టరేటు తెచ్చుకున్న తరవాత ఏం చేద్దామనుకుంటున్నావు?" అని కాసేపు ఆగి, "నువ్వు చెప్పద్దులే! డిగ్రీ చేతికి రాగానే ఏదో యూనివర్సిటీలో లెక్చరరుగా చేరుతావు. అంతేగా? . . . ఆ తరవాత అంచెలంచెలుగా, అదృష్టం బాగుంటే, అసిస్టెంటు ప్రొఫెసరుగా, ప్రొఫెసరుగా, హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటుగా మెట్లెక్కి కూర్చుంటావు.

"నీ అభిప్రాయంలో ఉపాధ్యాయవృత్తి మంచిది కావచ్చు. నిజానికికూడా అంతే. సంఘానికి ప్రత్యక్షంగా సేవ చేసేవి రెండే రెండు వృత్తులు—ఒకటి, ఉపాధ్యాయ వృత్తి; రెండవది, వైద్యం. ప్రస్తుతం ఈ రెండుకూడా పుచ్చిపోయాయి.

"నువ్వెలాగూ ఇప్పుడు డాక్టరువి కాలేవు. ఆ సంగతి వదిలేద్దాం. టీచింగ్ గురించి చూద్దాం. నానా కష్టాలు పడి డాక్టరేటు తెచ్చుకున్నా, ఆ తరవాత టీచింగ్ ప్రొఫెషన్‌లోకూడా చాలా కష్టనష్టాలున్నాయి. నీ మానాన నువ్వు ముక్కుకి సూటిగాపోలేవు. ఎవడో ఒకడు అడ్డు తగులుతుంటాడు." ఆపకుండా చెప్పుకుపోతున్నాడు లోకేశ్వరరావు.

"ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకు? చెప్పే కథేమిటో త్వరగా చెప్పకూడదూ?" అని అనుకుంటున్న రామారావు ఉద్దేశాన్ని గ్రహించినట్టుగా రంగంలోకి దూకాడు లోకేశ్వరరావు.

● ● ●

అది మామూలు యూనివర్సిటీ కాదు. టెక్నికల్ యూనివర్సిటీ. అక్కడ టెక్నికల్ కోర్సులు మాత్రమే ఉంటాయి. ఇటువంటివి దేశాభ్యుదయానికి చాలా అవసరం అవీ, అంత ముఖ్యమైనవి మామూలు యూనివర్సిటీలలా ప్రతి చోటా ఉండకూడదనుకుంటూ, ప్రభుత్వంవారు వాటిని అతి తక్కువ సంఖ్యలో స్థాపించారు.

అటువంటి ఒక యూనివర్సిటీలో వామనరావు అనే చిన్నవాడు చేరాడు. పేరుకు తగ్గట్టుగానే పొట్టిగా ఉన్నా, అతగాడి వయస్సు పెద్దదే. అంతేకాదు, అతని విద్యాభ్యాసం చాలా పొడుగైనది. చాలా సంవత్సరాలుగా హైస్కూలులోనూ, కాలేజీలోనూ చదివి, ఆఖరుకు యూనివర్సిటీ పాలపడ్డాడు.

వామనరావు తండ్రి ఒక పెద్ద పట్టణంలో ఓ పెద్ద ఉద్యోగంలో ఉన్నాడు. కంపెనీవాళ్ళు ఇచ్చిన లంకంత కొంపలో ఉంటున్నాడు. ఆయనగారు ఎంత పెద్ద ఉద్యోగస్థులో తెలుసుకోవడానికి ఆయనగారికున్న హాబీలు తెలుసుకుంటే చాలు. పెద్ద పెద్ద అరేబియన్ గుర్రాల్లాంటి ఇండియన్ అల్సేషియన్, కుక్కలు నాలుగు ఆయన చుట్టూ తిరుగుతూ ఉంటాయి. ఆఫీసు కెళ్ళేటప్పుడుకూడా కారులో వెనక సీటులో వాటిని కూర్చోపెట్టుకుంటారు. ఆయన మంచినీళ్ళు తాగడం మానేసి దరిదాపుగా పదిహేనేళ్ళు కావస్తూంది. దాహం వేసినప్పుడల్లా బిస్కెట్, వైట్ హార్స్, జానీవాకర్ పుచ్చుకుంటారు. మరీ దాహం విపరీతంగా ఉన్ననాడు పాలబుగ్గల పసిడి చానలను అలాగ్గా భోజనం చేస్తూ ఉంటారు.

అటువంటి వాడి కడుపున వామనరావు అవతారమెత్తాడు. కొడుకు ప్రతి క్లాసులోనూ బెంచీకి అంటుకుపోయి రెండేళ్ళ చొప్పున కూర్చుంటే, ఆయన ఏమీ బాధపడలేదు. యూనివర్సిటీ కెళుతున్న కొడుకుతో మొదటిసారిగా ఆప్యాయంగా మాట్లాడాడు.

"వామనా! నీకు చదువు ఒంట బట్టలేదని నేను బాధపడటం లేదు. ఆ విచారం నీకూ ఉన్నట్టు లేదు. కనీసం, అందులోనైనా నా కొడుకు వనిపించావు. ప్రస్తుతం నువ్వు యూనివర్సిటీకి వెడుతున్నావు. ఈ అయిదేళ్ల కోర్సు యూనివర్సిటీ అధికారులు ఒప్పుకుంటే, పదిహేను సంవత్సరాలు చదివినా నా కభ్యంతరం లేదు. కానీ, ఒక్కటి మాత్రం గుర్తుంచుకో! వచ్చేటప్పుడు మాత్రం బి. టెక్. డిగ్రీ చేత పుచ్చుకురా— రాగానే నీకోసం ఓ ఉద్యోగం రెడీగా కాచుకొని ఉంటుంది. గబుక్కున అందులో దూరిపోయి తండ్రికి తగ్గ కొడుకు వనిపించుకో!. . . 'ఇదేమిటి? డిగ్రీ తప్పకుండా తెచ్చుకోమంటాడు. ఇంతటి బాధ్యత మోయగలనా?' అని కలవరపడకు. ఆ భారం నా కొదిలెయ్యి. సంవత్సరానికొకసారి యూనివర్సిటీ కొచ్చి నీ బాగోగులు చూస్తాను . . . కానీ, క్లాసులకు మాత్రం రెగ్యులర్‌గా వెళ్ళాలి! తెలిసిందా? విష్ యూ గుడ్ లక్. మై బోయ్!"

తండ్రి ఉపదేశం చక్కగా ఒంట పట్టించుకొన్న వామనరావు క్లాసులకు మాత్రం ఖచ్చితంగా వచ్చేవాడు. ఒకసారి వాళ్ళ లెక్చరరు ఒకాయన పరీక్షలు దగ్గరకొచ్చేసినా పోర్షను పూర్తిచేయలేకపోయాడు. ఒక ఆదివారం ప్రైవేటు క్లాసు తీసుకుంటాననీ, లైబ్రరీకి వెళ్లి తను పూర్తిచేయలేకపోయిన టాపిక్ చదివి అర్థం చేసుకోగల వాళ్ళు క్లాసుకు రానక్కర్లేదని చెప్పాడు. ఆ మరుసటి ఆదివారం ప్రైవేటు క్లాసుకు ఒక్క వామనరావు మాత్రం వెళ్లి కూర్చున్నాడు. "ఇంత మందిలో నువ్వొక్కడివేనా చదివితే అర్థం చేసుకోలేనిది!" అని లెక్చరరు అడిగితే, "ఆ లైబ్రరీ ఎక్కడుందో నాకుగానీ, మా నాన్నకుగానీ తెలియదు, సార్! అందుకని క్లాసుకు వచ్చాను" అన్నాడట.

అలా ప్రతి రోజూ, ప్రతి క్లాసుకూ వచ్చి ముందు బెంచీలో కూర్చొని పాఠాలు వినే వామనరావుని చూసి లెక్చరర్లు తెగ ముచ్చటపడ్డారు. కానీ, పరీక్షల్లో పది, పదిహేను మార్కులకంటే ఎక్కువ వచ్చేవి కావు. వామనరావు తండ్రి తన వాగ్దానం ప్రకారం సంవత్సరానికొకసారి యూనివర్సిటీ కొచ్చి ప్రొఫెసర్లతోనూ, లెక్చరర్లతోనూ మాట్లాడి, ఆ సంవత్సరం కాకపోయినా పై సంవత్సరమయినా కొడుకును పై క్లాసులోకి తోయించేసేవాడు. అలా ఎనిమిదేళ్ళు గడిచిపోయాయి. బి. టెక్. ఆఖరు సంవత్సరంలోకి వచ్చాడు వామనరావు.

బలిచక్రవర్తి వామనుడికి మూడడుగుల నేల దానం చేయబోగా అడ్డుపడ్డ శుక్రాచార్యుడిలా, వామనరావు ఆ సంవత్సరం పాసవకుండా అడ్డంగా నిలబడ్డాడు తక్షకుడిలాంటి నాగేశ్వరుడు అనే లెక్చరరు.

మామూలు నాగుపాము అల్లంత దూరంలో తన శత్రువైన మనిషి వస్తుంటే తప్పుకొని దూరంగా పోతుంది. కానీ, నాగేశ్వరుడు ఎదురుగా వస్తున్న శత్రువును సూటిగా ఢీకొంటాడు.

క్లాసులో పాఠాలు బాగా చెపుతాడని ప్రతీతి. దానితో పాటు, దయా దాక్షిణ్యం లేకుండా, రాసిన సమాధానాల బట్టి మార్కులు తూచి వేస్తాడని విద్యార్థుల ఆరోపణ. అందుకే కాబోలు, అతని గదిలో బరువు తూచే త్రాసు, తూనికరాళ్ళు ఉంటాయి. ఒక సమాధానానికి నాలుగు మార్కులు వేస్తే, హరిహరాదులు దిగివచ్చినా దాన్ని కనీసం నాలుగున్నరగానైనా చేయడు. అతని పేపరులో తప్పే కుర్రాళ్లలో చాలామంది నూటికి నాలుగైదు మార్కులు తక్కువ వచ్చి తప్పుతుంటారు. అలాటివా


మోపిదేవి
దుర్గాప్రసాదరావు

డెవడైనా వచ్చి మొర పెట్టుకుంటే, ''నిజమే! నీ సంగతి చూస్తుంటే నాకూ విచారంగానే ఉంది. కానీ, ఏం చేయగలం? ఈ సారైనా బాగా చదువు!'' అని చెప్పి పంపించేస్తూ ఉంటాడు.

ఒకసారి అతగాడు ఎవరో బంధువుల పెళ్లికి వెళ్లాడు. అక్కడ సూటూ బూటూలో ఉన్న ఒకాయన నాగేశ్వరుణ్ణి చూడగానే లేచి నిలబడి చాలా వినయంగా, ''నన్ను గుర్తు పట్టారా, మాస్టారూ? ఫలానా సంవత్సరం మీ దగ్గర చదువుకున్నాను. మీ సబ్జెక్టులో రెండు సార్లు తప్పాను'' అన్నాడు.

వెంటనే నాగేశ్వరుడు, ''నువ్వు సుబ్బారావువి కదూ? రెండు సార్లేనా నువ్వు తప్పింది! అయితే ఎక్కడో తప్పు జరిగి ఉంటుందోయ్! నువ్విక్కడే ఉండు, ఇప్పుడే కనుక్కొని వస్తాను'' అంటూ పెళ్లి చూడకుండా వెంటనే యూనివర్సిటీలోని అకడెమిక్ సెక్షన్‌కు వెళ్లి, ఆరు సంవత్సరాల క్రింది మార్కుల షీటు తీయించాడు. ఎక్కడా పొరపాటు జరగలేదని, సుబ్బారావు నిజంగానే పాసయ్యాడని ఋజువు పరుచుకొని హాయిగా నిద్ర పోయాడు.

నాగేశ్వరుడు బి. టెక్. ఫైనలియరు వాళ్లకు 'ఇన్‌వెంటరీ కంట్రోల్' చెప్పేవాడు. వామనరావంటే



నాగేశ్వరుడికి సదభిప్రాయం లేదు. అలా అని దురభిప్రాయంకూడా లేదు. ఆన్యువల్ పరీక్షలో వామనరావుకు 'ఇన్వెంటరీ కంట్రోల్'లో నూటికి పదిహేను వచ్చాయి.

ఆ డిపార్టుమెంటు ప్రొఫెసరూ, హెడ్ అయిన రాజశేఖర్ నాగేశ్వరుణ్ణి పిలిపించాడు.

"చూడండి! మీ సబ్జెక్టులో చాలామంది కుర్రాళ్ళు తప్పుతున్నారు. అది ఎవరి తప్పువల్లో నా కర్థం కావడం లేదు. . . ఉదాహరణకు వామనరావు కేసు తీసుకోండి. అతగాడికి ఆటెండెన్సు సెంట్ పర్సెంటు ఉంది. అంత రెగ్యులర్‌గా క్లాసుకు వచ్చేవాడికి పరీక్షలో పదిహేను మార్కులొచ్చాయంటే ఆశ్చర్యంగా ఉంది!"

"అవును, సార్! నిజమే! వామనరావు తప్పాడంటే నాకూ ఆశ్చర్యంగానే ఉంది" అన్నాడు నాగేశ్వరుడు, ప్రొఫెసరు అభిప్రాయంతో ఏకీభవిస్తూ.

"ఆ సంగతి మీరూ ఒప్పుకుంటున్నారు కదా? మీరు విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠం చెప్పడం [illegible]నని నా అనుమానం. లేకపోతే, మీ క్లాసులో [illegible] మందిలో అయిదుగురు తప్పడమేమిటి?" నిష్ఠూరాలాడటం మొదలుపెట్టాడు ప్రొఫెసరు రాజశేఖర్.

"మరి మిగతా నలభై అయిదు మంది నే చెప్పేది అర్థం కాకుండానే పాసయ్యారంటారా?" కొంచెం కోపంగా ఎదురుప్రశ్న వేశాడు నాగేశ్వరుడు.

"సరేలే, మిస్టర్ నాగేశ్వర్! ఇప్పుడా వాగ్వివాదాలన్నీ ఎందుకూ? ఈ వామనరావు సంగతి కాస్త చూడండి. పూర్ ఫెలో! క్లాసులకు రెగ్యులర్‌గా వచ్చికూడా తప్పాడు" అంటూ బోలెడు సానుభూతి కురిపించి, "ఎలాగోలా వాడిని కాస్త పైకి నెట్టేయండి" అంటూ సలహా ఇచ్చాడు రాజశేఖర్.

"సారీ, ప్రొఫెసర్! అతగాడు రాసిన సమాధానాలకు అంతకంటే ఎక్కువ మార్కులియ్యడం నా వల్ల కాదు. నేను దిద్దింది పార్టు—ఎ. అందులో ఎనిమిది వచ్చాయి. పార్టు—బి ఎక్స్‌టెర్నల్ ఎగ్జామినర్ దిద్దగా ఏడు మార్కులు వచ్చాయి. వామనరావుకు కనీసం నలభై తొమ్మిదిన్నర అయినా వస్తే, మిగతా అర మార్కు కలిపి పాసు చెయ్యొచ్చు. అంతేకానీ, పదిహేను మార్కులు వచ్చినవాడికి సహాయం చేయడం అనేది ఇంపాసిబుల్" అన్నాడు నాగేశ్వరుడు నిర్వికారంగా.

'ఒక భావి భారత పౌరుడు తన సబ్జెక్టులో తప్పుతున్నాడనే విచారం ఇతగాడికి లేదేమిటబ్బా?' అనుకుంటూ అమితంగా ఆశ్చర్యపోయాడు రాజశేఖర్. వామనరావు విషయంలో అంత జాగ్రత్త తీసుకోవడానికి కారణం—రాజశేఖర్, వామనరావు తండ్రి స్నేహితులవడమే.

కొందరు సుఖాలలో స్నేహితులవుతారు; ఇంకొందరు కష్టాలలో స్నేహితులవుతారు. మరికొందరు మనస్సులు కలిసి స్నేహితులవుతారు. రాజశేఖర్‌కీ, వామనరావు తండ్రికీ స్నేహం స్వలాభం. రాజశేఖర్‌కు చాలా కంపెనీలలో షేర్లు ఉన్నాయి. వామనరావు తండ్రి మానేజింగ్ డైరెక్టరుగా ఉన్న కంపెనీ మరో ఆరు నెలల్లో ఓ లక్ష షేర్లు అమ్మకానికి విడుదల చేయబోతూంది. ఆ కంపెనీ వాటాదార్లందరికీ మంచి డివిడెండ్లు ప్రతి సంవత్సరం ఇస్తూ ఉండటంతో ఆ కంపెనీ షేర్లు కొనాలని ప్రొఫెసరుగారి చిరకాల వాంఛ. ఇన్నాళ్ళకు అదను దొరికింది. ఎలాగోలా తన డిపార్టుమెంటు సబ్జెక్టులలో వామనరావును పాసు చేస్తే ఓ రెండొందల షేర్లు ఇస్తానని వామనరావు తండ్రి వాగ్దానం చేశాడు. అదీ వాళ్ళిద్దరి మధ్య ఉన్న స్నేహం.

ఇహ ఎలాగూ నాగేశ్వరుడు ఈ సంవత్సరం తనతో కలిసి రాడనుకున్న రాజశేఖర్ సప్లిమెంటరీ పరీక్షలో నన్నా ఏదైనా చేయాలని ఆలోచించసాగాడు.

ఒక రోజు నాగేశ్వరుణ్ణి పిలిపించాడు.

"వచ్చే నెలలో సప్లిమెంటరీ పరీక్షలవుతున్నాయి. తప్పిన వాళ్ళందరితోపాటు వామనరావుకూడా అప్పియర్ అవుతున్నాడు. ఈ సారైనా కొంచెం చూడండి."

"మనం చూసే దేముందండి, అతగాడు రాసిన ఆన్సర్లు తప్పు? పాసవడం, తప్పడం అంతా అతగాడి మీదే ఆధారపడి ఉంది" అన్నాడు నాగేశ్వరుడు మామూలుగానే.

'నువ్వు ఇలా అంటావని నాకు ముందే తెలుసు లేవోయ్, వెధవాయా!' అన్నట్టుగా చూసి, "ఈ సారి సప్లిమెంటరీ పరీక్ష పేపరు ఇంటర్నల్ ఎగ్జామినర్‌గా మీరు పార్టు—ఎ దిద్దండి. నన్ను ఎక్స్‌టెర్నల్ ఎగ్జామినర్‌గా వేశారు కాబట్టి పార్టు—బి నేను దిద్దుతాను. మరో వారం రోజుల్లో ప్రశ్నపత్రం తయారుచేసి నాకు చూపించండి. ఈ లోపల వామనరావు ఏదైనా టాపిక్ అర్థం కాలేదని వస్తే మాత్రం కొంచెం విడమరిచి చెప్పండి" అన్నాడు రాజశేఖర్.



చిత్రం—కె. రంగారావు (దేవరకొండ)

"దాని దేముందండి! అతగాడు ఎప్పుడు వచ్చినా, అర్థంకాని విషయాలు చెప్పడానికి నేను తయారుగానే ఉన్నాను." కుర్చీలోంచి లేచాడు నాగేశ్వరుడు.

మరో నాలుగు రోజులకు వామనరావు ఠీవిగా నడుస్తూ నాగేశ్వరుడి గదిలోకి చొరబడ్డాడు, సిలబస్ చెప్పమంటూ. సంవత్సరం పొడుగునా చదివిన తరవాత సిలబస్ చెప్పమంటూ వచ్చిన అతగాడిని చూడగానే చిర్రెత్తుకొచ్చినా, ఓపిగ్గా సిలబసంతా చెప్పాడు.

అంతా విన్న వామనరావు, "మరి వీటిలో ఏ టాపిక్స్ చదవమంటారు?" అన్నాడు.

దానితో నిజంగానే కోపం వచ్చింది నాగేశ్వరుడికి. "మిస్టర్ వామనరావ్! సిలబస్‌లో ఉన్నవన్నీ ముఖ్యమయిన విషయాలే. అందులో కొన్ని చదివి, మరికొన్ని మానేయడం అన్న ప్రశ్న లేదు. అన్ని టాపిక్స్ చదివి పరీక్షకు రా! ఏ కేదైనా బోధపడకపోతే నా గదికి రా! లేకపోతే మా ఇంటికి రా!" అంటూ ఇంటి అడ్రెసు ఇచ్చి పంపాడు.

మరునటి రోజు ప్రశ్నపత్రం తయారు చేసుకొని ప్రొఫెసరుగారి దగ్గరి కెళ్ళాడు. ఆ ప్రశ్నలన్నింటిని ఎగాదిగా చూసి, "ఓహో! అంతమంది తప్పడానికి కారణం తెలిసింది. . . అసలు ప్రశ్నలే అర్థం కాకుంటే, సమాధానాలు ఎలా రాస్తారు?. . . ఈ ప్రశ్న లివ్వద్దు . . . ఇదిగో, ఇవిద్దాం!" అంటూ డ్రాయరు సొరుగులోనుంచి ఒక కాగితం తీసి చూపాడు రాజశేఖర్.

ఎక్స్‌టెర్నల్ ఎగ్జామినర్‌గా తన కిష్టమయిన ప్రశ్న లివ్వడానికి ఆయనకు అధికారం ఉండటంతో నాగేశ్వరుడు మరేమీ మాట్లాడలేదు. తన దగ్గరనుంచి వెళ్ళిన వామనరావు ఆ వెళ్ళడం, వెళ్ళడం సరాసరి ప్రొఫెసరు దగ్గరకు వెళ్ళాడని అతనికి తెలియదు, పాపం!

వామనరావు పరీక్ష రాశాడు. నాగేశ్వరుడు దిద్దిన పార్టు—ఎ లో ఏడు మార్కులొచ్చాయి. మార్కుల షీటు పుచ్చుకొని రాజశేఖర్ దగ్గరకు వెళ్ళాడు.

"పరీక్షలో వచ్చే ప్రశ్నలన్నీ ముందే చెప్పినా, వీడు ఏమీ రాయలేదే? ఇప్పుడేమిటి చేయడం?" ఆలోచిస్తున్న రాజశేఖర్ కళ్ళముందు షేరుసర్టిఫికెట్లు గిర్రున తిరుగుతున్నాయి. ఈ అవకాశం వదిలితే, మళ్ళీ ఆ షేర్లు ఈ జన్మలో తను కొనలేడు.

నాగేశ్వరుడు అందించిన మార్కులషీటును జాగ్రత్తగా చూడసాగాడు రాజశేఖర్.

"వామనరావుకు మీ పార్టులో ఏడు మార్కులు వచ్చాయా? అయినా ఫరవాలేదులే. నా పార్టులో అతగాడికి నలభైనాలుగు వచ్చాయి" అంటున్న రాజశేఖర్ మొహంలోకి విస్తుపోతూ నోరు ఆవలించి చూడసాగాడు నాగేశ్వరుడు.

• • •

గడియారం ఠంగుఠంగు మంటూ గంటలు కొట్టకపోయినా, రైలు టైము దాటిపోయిందని తెలుసు రామారావుకు. ఆవలిస్తూ, "సరే, పడుకుందామా, అప్పయ్యా!" అంటూ లేచి గదిలోకి వెళ్ళిపోతున్న తమ్ముడివంక చూస్తూ కూర్చున్నాడు లోకేశ్వరరావు.

(సశేషం)




# ఇండియన్ నైట్స్

మోపిదేవి
దుర్గాప్రసాదరావు

## అయిదవ రాత్రి

"తమ్ముడూ! నీ సామానంతా చిందరవందరగా పడి ఉంది. ఏమిటి కథ?" అన్నాడు లోకేశ్వరరావు ఆశ్చర్యంగా.

"*ఏమీ లేదు, అన్నయ్యా! ఎలాగూ నువ్వు కథలు* చెప్పి రోజులు దాటేస్తున్నావు కదా! అందుకని. . ." పలికాడు రామారావు.

"నా ఉపదేశం కొద్ది కొద్దిగా ఒంట పట్టుతోందన్న మాట. . . నే చెప్పేది బాగా అర్థం చేసుకో! నువ్వేదో డాక్టరేటు తెచ్చుకొని దేశాన్ని ఉద్ధరించుదామనుకుంటున్నావు. నీ ఆశయాలు ఎంతవరకూ ఆచరణీయమైనవో తెలుసుకోవడానికి ప్రయత్నించు. రీసెర్చి చేయడానికి ఎన్ని బాధలు పడాలో చెప్పాను. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న భండారం కొంత చెప్పాను. . . ఎవరైనా నిర్మాణాత్మకమైన పని చేయాలంటే ఉత్సాహం, అధికారం ఉండాలి. రెండింటిలో ఏది లేకపోయినా మనమేదీ చేయలేం.

"ప్రస్తుతం విద్యార్థులలో క్రమశిక్షణ లేదని మంత్రులు, విద్యావేత్తలు వాపోతున్నారు. దానికి కారణం కొంత *వరకూ ఉపాధ్యాయవృత్తిలో ఉన్నవారే.* అటువంటప్పుడు నువ్వేదో బ్రహ్మాండం బద్దలు చేస్తాననడం ప్రగల్భం కిందకే వస్తుంది. ఎందుకంటే, లెక్చరరుగా నీకు ఉత్సాహం తప్ప అధికారం ఉండదు. కాలం, ఖర్మం కలిసి వచ్చి ప్రొఫెసరు పదవి అధికారం నీ చేతికి వచ్చేనాటికి చుట్టుపక్కల పరిస్థితులవల్ల నువ్వూ వాళ్లలో ఒకడివయిపోతావు. . . ఇప్పటికైనా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారందరూ ఒకసారి వాళ్ల గురించి వాళ్లే ఆలోచించుకుంటే మంచిది.

"అదంతా ఎందుకుగానీ, చిన్న కథ ఒకటి చెపుతాను, విను!" కాండ్రించి ఉమ్మేసి, కుర్చీలో బాసింపట్టు వేసుకు కూర్చున్నాడు లోకేశ్వరరావు.

• • •

అదొక యూనివర్సిటీ. అక్కడ చాలామంది ప్రొఫెసర్లు, అసిస్టెంటు ప్రొఫెసర్లు, లెక్చరర్లు,




అసోసియేటు లెక్చరర్లు, ట్యూటర్లు ఉన్నారు. దేశంలో ఉన్న విజ్ఞానమంతా అక్కడే కేంద్రీకృతమైనట్టుగా ఉంటుంది, పైకి చూడ్డానికి.

ప్రొఫెసర్లకు టీచింగ్ కంటే తతిమా విషయాలంటే చాలా ఇష్టం. స్టాఫ్ క్లబ్బు ప్రెసిడెంటు అవడం, లేకపోతే హాస్టలు వార్డెన్‌గా పని చేయడం, అదీకాకపోతే ఏదో కమిటీలో ఉండడం గొప్ప ఘన కార్యంగా ఉండేది. దరిదాపుగా అందరూ కాన్ఫరెన్సుల పేరు చెప్పుకొని సంవత్సరానికి రెండుసార్లన్నా బొంబాయి, ఢిల్లీ, కలకత్తా వెళుతుంటారు. ఈ కాన్ఫరెన్సుల్లో వీళ్ళు చేసేదేమీ ఉండదు. వీళ్ళలాగే తతిమ్మా యూనివర్సిటీల నుండి వచ్చిన ప్రొఫెసర్లతో బేరసారాలు సాగిస్తారు. 'ఇస్తినమ్మా వాయనం అంటే, పుచ్చుకొంటినమ్మా వాయనం' అన్నట్టుగా, "మా యూనివర్సిటీ ఎగ్జామినర్‌షిప్పు నీ కిప్పిస్తాను. మరి నా మాటేమిటి?" అంటూ పది, పన్నెండు యూనివర్సిటీల ఎగ్జామినర్‌షిప్పు సంపాదిస్తారు. పోనీ, ఆ పేపర్లన్నీ వాళ్ళు దిద్దుతారా అంటే అదీ లేదు. ఏ రీసెర్చిస్కాలరో, లేకపోతే నోరు మెదపలేని జూనియర్ స్టాఫ్‌మెంబర్లో దిద్దుతారు. ప్రతిఫలం లేని పని చేయాలంటే ఎవడికైనా కష్టంగా ఉంటుంది. దానితో ఫస్టు క్లాసు రావలిసిన వాళ్ళకు సెకండు క్లాసులు, తప్పవలిసిన వాళ్ళు పాసవడం జరుగుతూ ఉంటుంది. ఈ ప్రొఫెసర్లు చేసే ఘన కార్యం ఏమిటంటే, చెక్కులు వసూలు చేసుకొని బాంకులో వేసుకోవడం.

మరికొందరు ప్రొఫెసర్లు తాము పని చేసే యూనివర్సిటీలో క్లాసులు తీసుకోరు. తమ క్లాసులన్నీ రీసెర్చి స్కాలర్ల మొహంమీద పడేసి, తాము మాత్రం బయటి యూనివర్సిటీల కెళ్ళి లెక్చర్లు ఇచ్చి డబ్బులు వసూలు చేసుకుంటారు.

ఇహ, లెక్చరర్ల సంగతి చూద్దామా అంటె, 'యథా రాజా తథా ప్రజా' అన్నట్టుగా ఉంది. 'పెద్ద వాడికి లేనిది, నా కేనా పట్టింది' అన్నట్టు బేఫర్వాగా తిరుగుతూ ఉంటారు. ప్రొఫెసర్ల దగ్గర మాత్రం చాలా కష్టపడిపోతున్నట్టు నటిస్తూ కాలం గడిపేస్తుంటారు.

ఇటువంటి పరిస్థితులలో చిక్కుకున్న ఆ యూనివర్సిటీలో రామూ, సోమూ అని ఇద్దరు లెక్చరర్లు ఉన్నారు. వీళ్ళిద్దరూ కలిసి ఒకే యూనివర్సిటీలో చదివారు. ప్రస్తుతం ఇద్దరూ ఒకే డిపార్టుమెంటులో పని చేస్తున్నారు.

రామూ ఎంతసేపు విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ ఉంటాడు. కుతంత్రాలు, కుబుద్ధులు తెలియని మనస్సులు తన చుట్టూ ఉన్నాయని, వాటితో పాటు కలిసి మెలిసి జీవితమంతా గడపటం తన అదృష్టం అని భావిస్తాడు. క్లాసుకు వెళ్ళేముందు జాగ్రత్తగా తయారయి వెళతాడు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు విసుక్కోకుండా ఒకటికి పది సార్లు విడమరిచి సమాధానాలు చెపుతాడు. అందువల్ల రామూ అంటే చాలామంది విద్యార్థులకు ఇష్టం.

విద్యార్థులలో పేరు తెచ్చుకోవాలంటే లెక్చరరుకు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి, పాఠాలు బాగా చెప్పడం, రెండవది పాఠాలు చెప్పకుండా వాళ్ళతో

ఒకడుగా కలిసి ఉండడం.

రామూ మొదటి పద్ధతి అవలంబిస్తే, సోమూ రెండవ పద్ధతిని వరించాడు. లెక్చరరుగా పనిచేస్తున్న గత రెండు సంవత్సరాలుగా అతగాడు తీసుకున్న క్లాసులు వేళ్లమీద లెక్క పెట్టొచ్చు. అలా తీసుకున్న కొద్ది క్లాసుల్లోనూ లోకాభిరామాయణం, ఊకదంపుడు కబుర్లు చెప్పేవాడు.

క్లాసులోనే కాదు, ఆరుబయట చెట్లకింద పది మంది విద్యార్థులను చుట్టూ పెట్టుకొని కబుర్లు సాగించేవాడు.

"మీ లెక్చరరు రావుగాడు లేడూ, వాడు మహా గట్టి పిండమోయ్! మీ క్లాసులో చదువుతోంది సీత, దాన్ని వలలో వేసేశాడు. వాడూ మగవాడంటే. . ." ఇలా సాగిపోతాయి కబుర్లు. ఒక్కొక్కసారి ఈ సంభాషణ లోకి తనతోపాటు పనిచేసే ఆడ లెక్చరర్లనుకూడా ఈడ్చేవాడు.

"దేవికారాణి క్లాసులో పాఠం చెపుతుంటే మీ కేమన్నా అర్థం అవుతోందటోయ్? పిటపిటలాడే ఒళ్ళుతో పాఠం చెపుతుంటే, బుర్ర కెక్కడం కష్టం కదూ? అంతెందుకు,రోజా నా ఆఫీసురూము కొస్తుంది. నే నంటే చాలా ఇష్టంలే. ఆ బిచ్ మాట్లాడుతుంటే నా కేనాడు ఏమీ అర్థం కాదు. ఆ ఒంపులు చూడటమే సరిపోతుంది."

ఈ కబుర్లన్నీ వింటుంటే విద్యార్థులకు మహా ఆనందంగా ఉంటుంది. ఆ చెప్పేవాడిని తమ ఆప్త బృందంలోని మనిషిగా తలపోసి, నెత్తి కెక్కించు కుంటారు.

సోమూ చెప్పే కబుర్లలో ఒక విధమైన ఆకర్షణ కనిపించేది విద్యార్థులకు. స్టాఫ్ మీటింగ్‌లో ఇద్దరు ప్రొఫెసర్లు ఓ చిన్న విషయంమీద ఎలా తన్నుకున్నదీ సోమూ వివరించి చెపుతుంటే తన్మయత్వం చెందేవారు. ప్రొఫెసర్లను ఎంతో ఉన్నత స్థానంలో నిలబెట్టి చూసుకునే విద్యార్థులకు, వాళ్ళకూడా మామూలు మనుష్యులలా 'తనకు ముందు కాఫీ ఇవ్వలేదు, మీటింగులో' అన్న విషయంమీద తన్నుకొన్నారంటే వినడానికి సరదాగా ఉండేది.

ఈ విధంగా రామూ, సోమూలు ఆ యూనివర్సిటీలో పలుకుబడి సంపాదించారు. పాఠాలు బాగా చెపుతాడని రామూని గౌరవించేది అతని దగ్గర చదువుతున్న విద్యార్థులు మాత్రమే. కానీ, సోమూ విషయం వేరు. యూనివర్సిటీలో ఉన్న అందరి విద్యార్థుల దృష్టిలో సోమూ చాలా గొప్పవాడు.

ఇలా క్లాసులు తీసుకోకుండా కబుర్లు చెవుతూ తిరిగే సోమూ పోర్షన్ కవర్ చేయడానికి చిన్న పద్ధతొకటి కనిపెట్టాడు. దాని పేరు 'హాండ్ అవుట్'. ఏదో పుస్తకంలోని అయిదు ఛాప్టర్లను సైక్లోస్టైల్ చేయించి అందరికి పంచిపెట్టి, పరీక్షల్లో వాటిమీదే ప్రశ్న లిచ్చేవాడు. దానితో నిజంగా అతగాడు దేవుడిలా కనిపించాడు విద్యార్థులకు.

రామూ పద్ధతి దీనికి పూర్తిగా విరుద్ధం. సంవత్సరం మొదటినుంచి ఆఖరు వరకూ క్లాసులు తీసుకొని, వాటికి బాగా ప్రిపేరు అయి వెళ్ళేవాడు. 'హాండ్ అవుట్' మాత్రం ఇచ్చేవాడు కాదు. విద్యార్థులలో రీడింగ్ హాబిట్ పెంచాలని రిఫరెన్సులు ఇచ్చి, లైబ్రరీకి వెళ్ళి చదవమనేవాడు.

యూనివర్సిటీలో ఎక్కడ, ఏ ఫంక్షన్ జరిగినా సోమూ మొదటి వరసలో ఉండేవాడు. రామూ లైబ్రరీలో ఉండేవాడు. ఎగ్జిబిషన్ నడపాలన్నా, కార్నివాల్ పెట్టించాలన్నా సోమూనే శరణ్యం యూనివర్సిటీ అధికారులకు. ఎందుకంటే, అతడు చెప్పినట్టల్లా విద్యార్థులు వింటారు.

తమ చేయవలసిన అసలు పని వదిలేసి, తతిమ్మా కార్యక్రమాలలో తిరుగుతున్నందుకు సోమూ ఏ నాడూ బాధ పడలేదు. పైగా, "వెధవ పాఠాలు చెప్పడంలో గొప్పతనమేముంది? అది ఎవరైనా చేయగలరు. నా లాగా 'ఎక్స్‌ట్రా కరిక్యులర్ అక్టివిటీస్' లో తిరగమనండి వాళ్ళను, చూద్దాం!" అంటూ నవ్వేవాడు.

ఆరేళ్ళు గడిచేసరికల్లా సోమూ ప్రొఫెసరయి కూర్చున్నాడు. రామూ మాత్రం ఇంకా లెక్చరరుగానే ఉన్నాడు.

● ● ●

"అదేమిటి పాఠాలు చెప్పనివాడు ప్రొఫెసరా?" ఆశ్చర్యపోయాడు రామారావు.

"అదే, అక్కడే ఉంది తమాషా! సోమూని ప్రమోట్ చేయకపోతే ఏదో మిషమీద విద్యార్థుల చేత సమ్మె చేయించచ్చు; లేదా నలుగురు కుర్రాళ్లను వెంటేసుకుని ఇంటర్వ్యూ కమిటీ మెంబర్ల బుర్రలు బద్దలు కొట్టించచ్చు. ఆ గొడవంతా ఎందుకని అతగాడిని అంచెలంచెలుగా ప్రమోట్ చేశారు."

గడియారం వంక చూస్తే ఒంటి గంట అయింది. ఇప్పుడు బయలుదేరినా రైలు అందుతుంది. కానీ, రామారావు కదలకుండా కూర్చున్నాడు. కాసేపయ్యాక ఆవలించాడు.

"సరే, అన్నయ్యా! నేను రీసెర్చికి వెళ్లడం మానేస్తున్నాను. మనిద్దరం కలిసి ఇంకా కలుషితం కాని వ్యవసాయరంగంలో పనిచేద్దాం" అంటున్న తమ్ముడి వేపు ఆనందంగా చూశాడు లోకేశ్వరరావు.

"కానీ, ఒక షరతు. ఇహనుంచి నువ్వు రోజూ కథలు చెప్పాలి!" గునుస్తూ అన్నాడు రామారావు.

"సరే, అలాగే! కానీ, ఇప్పుడు కాదు. ప్రస్తుతం పొలం పనులు విపరీతంగా ఉన్నాయి. ఓ రెండు నెలలు పోయాక పని ఎద్దడి తగ్గుతుంది. అప్పుడు మన సని కథలే కథలు."

గదిలోకి వెళ్ళి పడుకున్న రామారావు బుర్రలో ఒకే ఒక ప్రశ్న తిరుగుతూంది.

'అభ్యుదయానికి జీవగర్ర అయిన టీచింగ్ ప్రొఫెషన్ ఇంతగా కుళ్ళిపోయిన ఈ దేశం భవిష్యత్తేమిటి?'

(సమాప్తం)

# మద్రాసులో 'సత్యహరిశ్చంద్ర' నాటక ప్రదర్శన



ఇటీవల నెల్లూరు ఆంధ్రాభ్యుదయ నాటక కళామండలివారు మద్రాసు లోని సౌందర్య మహల్‌లో 'సత్య హరిశ్చంద్ర' నాటకాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు అధ్యక్షత వహించిన ప్రసిద్ధ సినీ నటుడు శ్రీ గుమ్మడి వేంకటేశ్వరరావు నటీనటుల నటన లోని నైపుణ్యాన్ని అభినందించారు. హరిశ్చంద్ర పాత్రను ఉన్నత స్థాయిలో పోషించిన ఎస్. ఎన్. గుప్త, కాలకౌశిక పాత్రను రసవత్తరంగా ఒప్పించిన పూటుకూరి కనకయ్యల కృషిని మెచ్చుకొన్నారు.

చంద్రమతిగా ఎస్. సరోజినీదేవి, మతంగకాంత పార్వతిగా మధు, విశ్వామిత్రుడుగా పువ్వాడు సుబ్బారావు, ఒకటవ నక్షత్రకుడుగా డి. దామోదరం నాయుడు, రెండవ నక్షత్రకుడుగా పి. కోటేశ్వరరావు నటించారు.

సినీ నటుడు మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి నటీనటుల నటనలోని ప్రత్యేకతలను వివరించి అభినందించారు.

—ఎల్లోరా